ప్రజాశక్తి

ఆదివారం 9 ఏప్రిల్ 2023 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

అసంపూర్తిగా ఉన్న ఫ్లైవోవర్ వద్ద నిరసన తెలుపుతున్న స్థానికులు, శంకుస్థాపన శిలాఫలకాన్ని చూపుతున్న బాబూరావు (అంతర్‌చిత్రంలో)

నిర్లక్ష్యం వీడాలి

గుణదల ఫ్లైవోవర్ నిర్మాణంపై సిపిఎం రాష్ట్ర నేత సిహెచ్.బాబూరావు

వెంటనే నిర్మించాలని స్థానికుల నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : గుణదల మూడు వంతెనల వద్ద 13 ఏళ్లుగా నిలిచిపోయిన ఫ్లైఓవర్‌ను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్రజలు ఆందోళన నిర్వహించారు. మధ్యలో నిర్మాణం ఆగిపోయిన బ్రిడ్జి మొండి గోడల వద్ద నిరసన తెలిపారు. ప్రభుత్వం వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యుడు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని నిరసించారు. మండుటెండలో జరిగిన కార్యక్రమంలో 80 ఏళ్ల వద్ధులు సైతం పాల్గొనటం గమనార్హం. ఈ ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

(మిగతా 6లో)

లక్ష్యం దిశగా ఇంటి పన్ను వసూళ్లు

రూ.38.45 కోట్లకుగాను రూ.30.56 కోట్లు రాబట్టిన సిబ్బంది

100 శాతం లక్ష్యంతో 167 పంచాయతీలు ముందంజ **ప్రధమ స్థానంలో విజయవాడ రూరల్**

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

ఎన్‌టిఆర్ జిల్లాలో 167 గ్రామ పంచాయతీలు 2022-23 ఆర్థిక సంవత్సరంలో నూరుశాతం ఇళ్ల పన్నులను వసూలు చేశాయి. జిల్లాలో మొత్తం 288 గ్రామ పంచాయతీలుండగా, వాటిలో 58 శాతం పంచాయతీలు (167) నూరు శాతం పన్నులను వసూలు చేయడం విశేషం. కాగా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో పాత బకాయిలతో కలిపి రూ.38.45 కోట్ల పన్నులను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఈనెల ఆరో తేదీనాటికి రూ.30.56 కోట్లను (79.50 శాతం) గ్రామ పంచాయతీలు వసూలు చేశాయి. కొత్తగా (మిగతా 6లో)

పంచాయతీల కృషి సత్ఫలితాలనిచ్చింది : డిపిఒ కె.సునీత

ఎన్టీఆర్ జిల్లా పంచాయతీ అధికారి (డిపిఒ) జె.సునీత ప్రజాశక్తితో మాట్లాడుతూ...2022-23 ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలు చేసిన కృషి మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లాలో రూ.38.45 కోట్ల పన్ను వసూళ్ల డిమాండ్ ఉందని, ఇందులో రూ.9.80 కోట్ల బకాయిలు, రూ.28.65 కోట్లు ప్రస్తుత ఏడాది డిమాండ్‌గా ఉందని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది కషితో రూ.30.97 కోట్ల పన్ను వసూలు చేసినట్లు తెలిపారు. వీటిలో రూ.6.50 కోట్లు బకాయిలు కాగా, రూ.24.06 కోట్లు ప్రస్తుత ఏడాది డిమాండ్ వసూలు అని తెలిపారు. పంచాయతీ, సచివాలయ ఉద్యోగుల కషిని ఆమె కొనియాడారు. ఇంకా, గ్రామ పంచాయతీలు రూ.7.88 కోట్ల పన్ను వసూలు చేయాల్సి ఉందని, ఇందులో రూ.4.58 కోట్లు ప్రస్తుత ఏడాది డిమాండ్ కాగా, రూ.3.29 కోట్లు బకాయిలు ఉన్నాయని ఆమె తెలిపారు. మిగిలిన 20.50 శాతం పన్ను వసూళ్లను వీలైనంత త్వరగా వసూలు చేసేందుకు అధికారులు ప్రత్యేక దష్టి సారించారని చెప్పారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ బి.శివ శంకరరావు; సభలో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు

ఆధునిక శస్త్ర చికిత్సలపై అవగాహన అవసరం

ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ శివశంకరరావు,

వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : మారుతున్న జీవనశైలితో పాటు ఒత్తిడి తదితర కారణాలతో ఇటీవల కాలంలో గుండె సమస్యలు పెరిగిపోతున్నాయని పలువురు ప్రముఖులు అన్నారు. నగరంలోని హోటల్ వివంతలో శనివారం ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఇంటర్‌వెన్షనల్ కార్డియాక్ సర్జన్స్ (ఐఎఐసిఎస్) ఆవిర్భావ కార్యక్రమం జరిగింది. ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ బి.శివ శంకరరావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం డాక్టర్ శివ శంకరరావు మాట్లాడుతూ ప్రజలకు గుండె సంబంధ సమస్యలపైన, ఆధునిక చికిత్సలపైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైద్య చికిత్సలో ఎప్పటికప్పుడు అత్యాధునిక పద్ధతులు వస్తున్నాయన్నారు. కార్డియాక్ సర్జరీలోనూ అత్యాధునిక పద్దతులు వచ్చాయని తెలిపారు. అతిథిగా పాల్గొన్న వైద్య, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం వరకూ కమ్యూనికబుల్ డిసీజెస్ ఎక్కువగా ఉండేవన్నారు. ఇటీవల కాలంలో నాన్ కమ్యూనకబుల్ డిసీజెస్ పెరుగుతున్నాయన్నారు. ప్రధానంగా రక్తపోటు, మధుమేహం వంటి జబ్బులు పెరిగాయని, ఇవి 30 నుండి 40 ఏళ్ల మధ్య ఉన్న వయస్సు వారికీ రావడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. నాన్ కమ్యూనకబుల్ డిసీజెస్ ద్వారా 63 శాతం మరణాలు సంభవిస్తున్నాయని, వీటిలో 32 శాతం గుండె సంబంధ సమస్యలు కారణంగా ఉంటున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో జీవనశైలిలో మార్పులు చేసుకుని మంచి అలవాట్లను ఆధునిక శస్త్ర చికిత్సలపై అవగాహన అవసరం (మిగతా 6లో)

ఇంటర్‌వెన్షనల్ కార్డియాక్ సర్జన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా డాక్టర్ గుంటూరు వరుణ్ ఎన్నిక

ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ ఇంటర్‌వెన్షనల్ కార్డియాక్ సర్జన్స్ జనరల్ సెక్రటరీ అండ్ ట్రెజరర్‌గా విజయవాడకు చెందిన ప్రముఖ గుండె శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ గుంటూరు వరుణ్ ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ముంబాయికి కెందిన డాక్టర్ జైనుల్లాబెడెన్ హమ్‌దులే, ఉపాధ్యక్షులుగా కొయంబత్తూరుకు చెందిన డాక్టర్ ప్రశాంత్ వైజయంత్, జాయింట్ సెక్రటరీగా బిలాయ్‌కు చెందిన డాక్టర్ సుర్‌ప్రీత్ చోప్రా ఎన్నికయ్యారు. మంగుళూరుకు చెందిన డాక్టర్ జయకృష్ణన్, చెన్నయ్‌కు చెందిన డాక్టర్ జస్వంత్ ముప్పాల, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అభిజిత్ ఎం దసీట్‌వార్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

శంభోర్మూర్తి: చరతి భువనే శంకరాచార్య రూపా:

శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారి దేవస్థానములు

శ్రీ గురుధామం - చినకంచి - నున్న, విజయవాడ రూరల్, (వికాస్ కాలేజి రోడ్)

శ్రీ చంద్రమౌళీశ్వరాలయము అష్టలక్ష్మీ సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి దేవాలయము

శ్రీ ఏకామ్రనాథస్వామి వారి మందిరము - శ్రీ కార్తికేయ దేవాలయము - శ్రీ స్వామినాథ స్వామి వారి దేవాలయము

శృతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం। నమామి భగవత్పాద శంకరం లోకశంకరమ్॥
అపార కరుణాసింధు జ్ఞానదం శాంతరూపిణం చంద్రశేఖర సద్గురుం ప్రణమామి ముదావహమ్॥

శ్రీ కంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధీశ్వరులు జగద్గురువులు

శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారు

విజయ యాత్రలో భాగంగా చినకంచి శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారి దేవస్థానములకు ది. 9-4-2023న ఆదివారం నాడు సాయంత్రము గం॥ 4.00 లకు విచ్చేయుచున్నారు. దేవాలయాల సందర్శనతో పాటు భక్త మహాజనులందరిని ఆరోజున అనుగ్రహ భాషణములతో ఆశీర్వదించనున్నారు. ది. 10-4-2023 న సోమవారం నాడు శ్రీ మహాత్రిపుర సుందరీ సమేత చంద్రమౌళీశ్వర త్రికాల పూజ చేయనున్నారు. 2500 సం॥కు పూర్వం శ్రీ ఆదిశంకరాచార్యులు వారు కైలాసం నుండి తీసుకువచ్చిన శ్రీ చంద్రమౌళీశ్వర మహాస్వామివారిని దర్శించే మహాభాగ్యం మనందరికీ కలుగుతున్నది. ఈ రోజున విచ్చేయు భక్త మహాజనులందరకు తీర్థ ప్రసాదములు ఇవ్వనున్నారు. అందరికీ అన్నప్రసాదము ఏర్పాటు చేయటమైనది. కావున తామెల్లరూ విచ్చేసి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

ఇట్లు

నున్న చినకంచి భక్త బృందం

శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారి సేవాసమితి

మరియు **శ్రీశ్రీశ్రీ స్వామినాథ స్వామివారి సేవాసమితి**

'జగనన్న నువ్వే మా నమ్మకం'పై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల లో శనివారం రెండో రోజు వైసిపి ఆధ్వర్యంలో జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో, అరుంధతి కాలనీల్లో పట్టణ వైసిపి అద్యక్షుడు గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి గహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కర పత్రాలు పంపిణీ చేసి స్టిక్కర్లు అంటించి విస్తత ప్రచారం నిర్వహించారు. మండలం లోని ఆయా గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. **ప్రజాశక్తి-గంపలగూడెం :** మండల కేంద్రమైన గంపలగూడెం తూర్పు దళితవాడలో శనివారం జగనన్న మా భవిష్యత్తు, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త గుండ్ల వంశీకృష్ణ, కోట దాసు కోట సునీత, తదితరులు పాల్గొని ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమాలపై వివరించారు. ప్రభుత్వం అందజేసిన ప్రజా మద్దతు పుస్తకంపై ప్రజా అభిప్రాయాలను సేకరించారు. గహసారథులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ రూరల్ :** ప్రసాదంపాడు గ్రామంలో సచివాలయ కన్వీనర్లకు గహసారధులకు మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. సచివాలయం-3 పరిధిలో గడపగడపకు వెళ్లడం, ప్రజాభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం వైసీపీ నాయకులు కొమ్మా కోటేశ్వరరావు (కోట్లు), జడ్పిటిసి కాకర్లమూడి సువర్ణ రాజు, ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి, సచివాలయాల జేఏసీ కన్వీనర్ సాదం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా శనివారం 45వ డివిజన్ పరిధిలో ఉన్న 135,136,137,138 సచివాలయం కన్వీనర్లు ,45వ డివిజన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలవరపు కష్ణ ఇంటింటికీ వెళ్లి జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్ అంటించడం జరిగింది. జగనన్న చేసిన మంచి కార్యక్రమాలు,మంచి పథకాల గురించి వివరించారు. ఆయా సచివాలయాల పరిధిలోని ఇంటింటికీ వెళ్లి జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్ అంటించారు. **ప్రజాశక్తి - తిరువూరు :** మానమ్మకం నువ్వు జగన్ అన్న మా భవిష్యత్ నువ్వే జగన్ అన్న కార్యక్ర మంతో ప్రతిపక్ష టిడిపి నాయకులలో వణుకుపుడుతుందని శాసన సభ్యులు (ఎమ్మెల్యే) కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. మనమ్మకం నువ్వు జగన్ అన్న కా ర్యక్రమాన్ని తిరువూరు నగర పంచాయతీలోని 1,2,16,19 తదితర వార్డు ల్లో ఆయన గహసారధులు, కౌన్సిల ర్లతో కలిసి ప్రారంభించారు. ఈసంద ర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ఏఇంటి కెళ్లి నా జగన్ పాలన ఎంతో బాగుందని, పార్టీలతో సంబం ధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకా లు వస్తున్నాయని, మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ యెలుగోటి విజయ లక్ష్మీ, కౌన్సిలర్లు కొలికపోగు నిర్మల, పరసా సత్యనారాయణ, తంగిరాల వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కాలసాని విజయ లక్ష్మి పాల్గొ న్నారు. 3వ వార్డులో నగర పంచాయ తీ చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయి ఎఎంసి డైరెక్టర్ గత్తం నాగేశ్వరరావుతో కలిసి ఇంటికెళ్లి కరపత్రాలు పంపిణి చేసి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.

కంచికచర్లలో...



విజయవాడరూరల్‌లో...

గుర్తుతెలియని మృతదేహం వెలికితీత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని జయంతిపురం గ్రామ శివారులో పోచంపల్లికి వెళ్లే రోడ్డులో కొత్తగా వేసిన మెటల్ గ్రావెల్ రోడ్డు పక్కన ఉన్న బోధలో సంచిలో ఉన్న గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. దీంతో జయంతిపురం వీఆర్వో ధార గోవిందరాజు చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాద్‌కు సమాచారం అందించగా పోలీసులు వచ్చి గోనేసంచిలో నుంచి మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడికి సుమారుగా 30 నుండి 35 సంవత్సరాలు ఉంటాయని,అతన్ని ఎవరో ఎక్కడో హత్య చేసి ఎరువుల సంచిలో మూట కట్టి ఇక్కడకు తీసుకోచ్చి పాతిపెట్టిఉంటారని అనుమానిస్తున్నారు. వీఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. సదరు వ్యక్తి గురించి ఏమైనా సమాచారం తెలిసిన ఎడల జగ్గయ్యపేట సిఐ, చిల్లకల్లు ఎస్సై 8332983809, 9440796465 కు సమాచారం తెలపాలని కోరారు.

కిరణ్‌కుమార్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-మైలవరం : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ్యునిగా, స్పీకర్ గా, ముఖ్యమంత్రిగా పదవులు అనుభవించి పార్టీ మారిన వెంటనే కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే విధంగా మాట్లాడటం హేయమైన చర్య అన్నారు. దివంగత రాజశేఖర్ రెడ్డి మరణానంతరం కిరణ్ కుమార్ రెడ్డి సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి స్థానాన్ని కల్పించిందన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని కాదని మరొక పార్టీలోకి వెళ్లిన వెంటనే పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను విమర్శించే స్థాయి కిరణ్ కుమార్ రెడ్డికి లేదన్నారు. రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడం కోసమే ఆయన పార్టీ మారారని వ్యక్తిగతంగా శాసనసభ్యునిగా గెలవలేని స్థితిలో కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారని నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అన్నవరపు దుర్గారావు బ్లాక్-1 అధ్యక్షులు దోసపాటి గిరిధర్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులోకి చేప పిల్లలు విడుదల

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు మండలం రోలుపడిలోని ఊర చెరువులో ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి రూ.రెండు లక్షల విలువైన చేపపిల్లలను శనివారం వదిలారు.చేప పిల్లల పెంపకం ద్వారా ఆర్థికంగా అభి వద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ బండి సుజాత, జడ్పిటిసి వై.రామచంద్రారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు బండి రవి, తాళ్లూరి నవీన్ కుమార్, సర్పంచ్ కాంతమ్మ, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి క్రీస్తు సువార్త సభలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం కేతవీరుని పాడు గ్రామం ఎస్సి కాలనీలో ఈనెల 10,11,12 తేదీల్లో క్రీస్తు సువార్త సభలు నిర్వహిస్తున్నట్టు కేతవీరునిపాడు గ్రామం పాస్టర్ బి.పరిశుద్ధరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేతవీరుని పాడు గ్రామం ఎస్సి కమ్యూనిటీ హాలు నందు జరిగే సువార్త సభలకు ముఖ్య అతిథులుగా నందిగామ ఎంఎల్ఎ డా.మొండితోక జగన్‌మోహన్ రావు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య, గౌరవ అతిథులుగా బ్రదర్ కె.మదుబాబు, ఎస్.జయరాజు, వాక్యోపదేశకులుగా ఇవాంజలిస్టు యేసుపాదం, కె.ఆనంద్, ఎం.సుధాకర్, సిస్టర్ కె.రమ,సిహెచ్ నాగమణి, ఎం.ఆషా తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు.

పాస్టర్ బి.పరిశుద్ధరావు

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ గౌతం హైస్కూల్‌లోని విద్యార్థినీ విద్యార్థు లకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు జరుగు తున్న తీరు, వాటి నివారణకు తీసుకునే జాగ్రత్తలపై శనివారం అవగాహన కార్యక్రమం జరిగింది. పోక్సోయాక్ట్ , డైయల్ 100, 112, దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు గురించి, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి, ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం తదితర పలు విషయాలపై దిశా ఇన్స్పెక్టర్ వాసవి, వారి సిబ్బందితో అవగాహనా కార్యక్రమం శనివారం జరిగింది. దీనిలో భాగంగానే ఇబ్రహింపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాజీ మన్యం వద్ద , రాయనపాడు వర్క్ షాప్ సెంటర్ ఏరియాల లోని వివిధ ప్రదేశాలలోని ప్రజలకు,చేరువ వాహనం ద్వారాపోలీసు అధికారులు అవగాహన కల్పించారు. చిన్నపిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ప్రజలు నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు, సిబ్బంది , స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అన్నకాంటీన్ నిర్వహణకు నగదు వితరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని జయంతిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యులు పట్టణంలో 277 రోజుల నుండి నిర్విరామంగా పేద ప్రజలకు ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ కు 17వేల రూపాయల నగదును తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, నియోజకవర్గ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముల్లంగి రామకష్ణారెడ్డి, కొటారు సత్యనారాయణ ప్రసాద్, మేకా వెంకటేశ్వర్లు, కట్ట వెంకట నరసింహారావు, యానాల గోపీచంద్, మైనేని రాధాకష్ణ, గ్రామ నాయకులు భూక్య వాచ్చా, ఇస్లావత్ అర్జున, భూక్య దుర్గ, ఇస్లావత్ శ్రీను, మలావత్ వెంకటేశ్వర్లు(సేటియ), బాణావత్ శ్రీను, వాడకొప్పుల కొండ, లాహెూరీ చైతన్య, లాహెూరి నాగరాజు, లాహెూరి ఆదినారాయణ, బాణావత్ గొబ్రియ, బాణావతి నరసింహ, భూక్య నాగరాజు, ఇస్లావత్ కష్ణ, లాహెూర్ కొండ, బాణావత్ నాగు, బాణావతి సైదా, కేలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేత

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని ఊటుకూరు గ్రామ పిఎసి ఎస్ సభ్యుడు తమ్మిశెట్టి జమలయ్య మతిచెందగా ,మట్టి ఖర్చులకు పది వేల రూపాయలు అందజేసినట్లు అధ్యక్షుడు ఆలపాటి ఉమా మహేశ్వ రరావు తెలిపారు.జిల్లా బ్యాంకు నుండి 6000 తమ శాఖ నుండి 4000 రూపాయల చొప్పున ప్రాథమికంగా అందజేసినట్లు ఉమా వివరించారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు అందని వేతనాలు

- 37వ డివిజన్లో కార్మికుల నిరసన
- సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు సంఘీబావం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీరామనవమి, గుడ్ ఫ్రైడే, రంజాన్ పండుగలు పూర్తవుతున్నా నగరంలోని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మకులకు వేతనాలు ఇవ్వకపోవటం బాధాకరమని సిఐటియు రాష్ట్ర నాయకులు సి.హెచ్. బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం 37వ డివిజన్ నగరపాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వారి కార్యాలయం వద్ద కాంట్రాక్టు మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న సిఐటియు రాష్ట్ర నాయకులు సి.హెచ్. బాబురావు, టి.ప్రవీణ్, ఎస్.జ్యోతి బాసు సంఘటనా స్థలానికి చేరుకుని కార్మికులకు సంఘీభావం ప్రకటించి, నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8వ తేదీ వచ్చినా నేటికీ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా నగరపాలక సంస్థ అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. మంత్రులు, శాసనసభ్యులకు గౌరవ వేతనాలు సకాలంలో ఇస్తూ, పేద కార్మికులకు కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని మాట చెప్పి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కార్మికులను మోసగించారన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన అందవలసిన వేతనాలు విజయవాడ మరియు రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 8వ తేదీ వచ్చినా వేతనాలు అందలేదన్నారు. కొత్త ఆర్థిక సంవత్సరం, పండుగ సెలవులు పేరుతో అధికారులు మభ్యపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రులు, ప్రజాప్రతినిధులకు లేని ఇబ్బంది, నిరుపేద కార్మికుల జీతాలు ఇవ్వటానికి ఎందుకు కాలయాపన జరుగుతోందన్నారు. పేదల ప్రభుత్వంగా అభివర్ణించుకునే ముఖ్యమంత్రి నిరుపేద మహిళ కార్మికులకు సైతం వేతనాలు ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని, పేదల ప్రభుత్వంగా చెప్పుకునే వైఎస్ఆర్ సర్కార్ నిరుపేద మహిళా కార్మికులకు సైతం వేతనాలు ఇవ్వకుండా కడుపు మార్చడం తగదన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, పన్నుల భారాలతో జీవనమే కష్టంగా మారితే, జీతాలు కూడా సకాలంలో ఇవ్వకపోతే ఎలా కుటుంబాలు గడుస్తాయని అన్నారు. ఇంటి పన్నులు, చెత్త పన్నులు సకాలంలో కట్టకపోతే పెనాల్టీలు విధిస్తున్నారని, విద్యుత్ బిల్లులు కట్టకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంతో సహా పలు సెక్షన్లలో బలహీన వర్గాలు, మహిళలు అత్యధిక మంది కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్నారని, అయినా ప్రభుత్వం వీరి ఎదల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. పండుగ వేళ పారిశుధ్య, ఇతర సిబ్బందికి సెలవులు కూడా ఇవ్వకపోవటం సరికాదన్నారు. జీతాలు సక్రమంగా చెల్లించరు కానీ, కార్మికులకు పని భారం మాత్రం విపరీతంగా పెంచేశారన్నారు. కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ సొమ్ము పూర్తిగా కార్మికుల ఖాతాలలో జమ అయ్యేలా చూడాలన్నారు. తక్షణమే వేతనాలు ఇవ్వకపోతే నగరవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేయక తప్పదని, కార్మికులకు అండగా సిఐటియు నిలుస్తుందన్నారు. నేడు జరిగిన నిరసనలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

వైసిపి పాలకుల అసత్య ప్రచారం : బండే

ప్రజాశక్తి-కోడూరు

వైసీపీ ప్రభుత్వం అసత్య ప్రచారాలతో ప్రజల్ని మోసం చేస్తోందని కోడూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు ఆరోపించారు. కోడూరు మండలంలో నిర్వహిస్తున్న గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు ఇవ్వకుండానే ఇచ్చినట్లుగా కరపత్రాలు వైసిపి నాయకులు పంచుతున్నారని విమర్శించారు. ఇస్మాయిల్ బిగ్ పేట గ్రామానికి చెందిన బండే లక్ష్మీ కి ఇంటి స్థలం కేటాయించినట్లు, తద్వారా

వైసిపి బ్రోచర్ ప్రదర్శిస్తున్న టిడిపి నాయకులు

ప్రభుత్వం నుంచి రూ.రెండు లక్షల లబ్ది చేకూరినట్లు కరపత్రంలో చూపించారని పేర్కొన్నారు. ఆమెకు ఇంటి స్థలం ఎక్కడ ఇచ్చారో స్థానిక అధికారులు, వైసిపి నాయకులు చూపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మోసపూరిత ప్రచారాలు మాని ప్రజల వద్దకు వాస్తవ నిరూపణతో వెళ్లాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, అవనిగడ్డ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మద్దూరి కాంతారావు, కోడూరు మండల తెలుగు యువత అధ్యక్షులు, బడే గాంధీ, మల్లాది ప్రసాద్, మేకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలతోపాటు ఉద్యోగ భద్రతకు కృషి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

హౌస్ కీపింగ్, కుకింగ్, కేర్ టేకర్ శిక్షణతో పాటు గల్ఫ్ దేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ శ్రీకారం చుట్టింది. కనీసం 5 వ తరగతి చదివి, 18 నుండి 45 ఏళ్ళ లోపు వయసు ఉన్న మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతుంది.

రాష్ట్రంలో మహిళలు ఉపాధి కొరకు నకిలీ ఏజెంట్లు చేసే మోసాలతో విదేశాలకు వెళ్ళి ఇబ్బందులు గురౌతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ గోదావరి, కడప జిల్లాలలో హౌస్ కీపింగ్, కుకింగ్, కేర్ టేకర్ అంశాలపై శిక్షణ ప్రారంభించింది. శిక్షణలో విదేశాలలో అనుసరించే సంస్కృతి, పద్ధతులు, అలవాట్లు, విధానాలు, దేశ చట్టాలు అవగాహన కల్పిస్తారు. అనంతరం గల్ఫ్ దేశాలలో ఉపాధి కల్పిస్తారు. ఉపాధి పొందడానికి వెళ్లిన ఉద్యోగి జీతభత్యాలు, తలెత్తే ఇబ్బందులు భారత రాయబార కార్యాలయం బాధ్యత వహిస్తుంది. తగిన సహాయం అందిస్తుంది. మరిన్ని వివరాలకు కోఆర్డనేటర్ 9440444033 ను సంప్రదించాలని కోరారు.

ఇంగ్లీషు పరీక్ష ప్రశాంతం : డిఇఒ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెర సుల్తానా తెలిపారు. మొత్తం 20039 మంది విద్యార్థులకు గాను 19803 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. 236 గైర్హాజరు అయినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి 7, ఫ్లైయింగ్ స్క్వాడ్ 34, మొత్తం 41 పరీక్షా కేంద్రాలను పరిశీలించామన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం నేత బాబూరావు మృతి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం దావాజీగూడేనికి చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు యలమర్తి బాబూరావు (70) శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. భవన కార్మికుల సమస్యలపై జరిగిన అనేక పోరాటాల్లో ఆయన పాల్గొన్నారు. సంఘం అభివృద్ధికి కృషి చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బడుగు మరియదాసు, నాయకులు మోటమర్రి నాగబ్రహ్మాచారి, సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి తదితరులు బాబూరావు భౌతిక కాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్ర జరిగింది. గ్రామంలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

పల్లెల్లో ఏరులైపారుతున్న మద్యం

ప్రజాశక్తి- గన్నవరం

గన్నవరం మండలంలోని పలు గ్రామాల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. షాపులు లేకున్నా బెల్టులు, కొంతమంది వ్యక్తులు ద్విచక్ర వాహనాల్లో మద్యం సీసాలు పెట్టుకుని మందుబాబుల ఇళ్లకు వెళ్లి ఇస్తున్నారు. మద్యం సీసా ధర పై అదనంగా రూ.20 నుండి రూ.50 రూపాయలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. దావాజిగూడెం, ముస్తాబాద, గన్నవరం, కేసరపల్లి, అల్లాపురం, వీరపనేనిగూడెం గ్రామాల్లో మద్యం ఏరులై పారిందని, పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. పల్లెల్లో దుకాణాలతో సంబంధం లేకుండా మద్యం ఏరులై పారుతోంది.

షాపులు లేకున్నా మందు ఫుల్‌గా సరఫరా అవుతోంది. మందులు పీకల దాకా తాగి రోడ్లపై పడిపోతున్నారు. మహిళలకు ఇబ్బందులు తప్పడం లేదు. బెల్టు షాపులు ఎత్తేయాలనే ప్రభుత్వ ఆదేశాలు పూర్తిగా అమలు కావడం లేదు. దీనిని మేధావు లు, విద్యావంతులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల్లో ప్రతి గ్రామంలోనూ బెల్టు షాపులు రహస్యంగా నడుస్తున్న విషయం అందరికీ తెలుసునని చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు దాడులు చేసి సరిపెడుతున్నారు. కొంత మందికి వార్నింగ్ ఇస్తున్నారు. అయితే మద్యం అమ్మకాలు ఆగడం లేదు. మండలంలోని ముస్తాబాద, సూరంపల్లి, పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపవరపుగూడెం, చిక్కవరం, కొత్తగూడెం, తెంపల్లి, చిన ఆవుటపల్లి, అల్లాపురం, బుద్ధవరం, అజ్జంపూడి, వివిఎస్ పురం, చెంచులకాలనీ, గన్నవరం, మర్లపాలెంతోపాటు ఉంగుటూరు మండలంలోని 27 గ్రామాల్లో, బాపులపాడు మండలంలోని 34 గ్రామాల్లో, విజయవాడ రూరల్ మండలంలోని ఏడు గ్రామాల్లో మద్యం ఫుల్‌గా లభిస్తుందని స్థానికులు చెబుతున్నారు. మందు అమ్మే వారికి ఫోన్ చేస్తే చాలు సీసా లు ఇళ్లకు వస్తున్నాయని యువకులు తెలిపారు. ముస్తాబాదలో ఆగని మందు వ్యాపారం

ముస్తాబాదలో మద్యం వ్యాపారం పెద్దఎత్తున సాగుతోంది. ఇళ్లలో మద్యం కేసులు నిల్వ పెట్టి అదనపు రేట్లకు అవసరమైన వాళ్ల గృహాలకు తీసుకెళ్లి ఇస్తున్నారని చెబుతున్నారు. గత కొన్నేళ్లు గా షాపు లేకున్నా బెల్టులు సాగాయి. నిర్వాహకులు దండిగాజేబులు నింపుకున్నారనే వాదనుంది. అధికారులు బెల్టుల నియంత్రణకు వెళితే రాజకీయ వత్తిళ్లతో వెనక్కి వచ్చేస్తున్నారనే విమర్శ లేకపోలేదు. ప్రధాన కూడలి ఏరియాల్లో, షాపుల్లో పెట్టి పగలు, రాత్రి తేడాలు లేకుండా మందు అమ్మేస్తున్నారని మహిళలు వాపోతున్నారు. కార్మికులు సంపాదించిన సొమ్మంతా మందుకే ఖర్చుచేస్తున్నారని వాపోతున్నారు.

రోల్డ్‌గోల్డ్ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు శూన్యం

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్

రోల్డ్‌గోల్డ్ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు శూన్యమని జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ విమర్శించారు. జనసేన పార్టీ

ఆర్థిక సహాయం అందజేస్తున్న బండి రామకృష్ణ

ఆధ్వర్యంలో నగరంలోని ఏడో డివిజన్లో పర్యటించి ప్రజలను కలిసి ఆయన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ బందరును ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన చిలకలపూడి రోల్డ్ గోల్డ్ పరిశ్రమ ఇక్కడ ఉండటం మనందరికీ గర్వకారణమన్నారు. కోట్లాది రూపాయలు ఈ డివిజన్ నుంచి ప్రభుత్వానికి ఆదాయరూపంలో వస్తున్నా అభివృద్ధికి నోచుకోకపోవడం శోచనీయమని విమర్శించారు. డ్రెయినేజీ వ్యవస్థ పూడికలు తీయక మురికినీటి పారుదల ఆగిపోయిందన్నారు. కొన్నిచోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టాలని, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని యానాదుల కాలనీలో ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని బండి రామకృష్ణ తెలిపారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వంకా వెంకటేశ్వరావు, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నూతుల గంటి శ్రీనివాస్‌కు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.20 వేలు ఆర్థిక సాయం జన సైనికుల సహకారంతో బండి రామకృష్ణ బాధితులకు అందజేశారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్, జిల్లా నాయకులు వంపుగడవల చౌదరి, జన్ను నాగరాజు, డివిజన్ ఇంచార్జులు పినిశెట్టి వేణు,ఏడు0 బాకుల వాసు, త్రిపురారితరుణ్,ఉచా చంటి, ఉడుముల బుజ్జి,రామినీయుడు,వడ్డీ చిరంజీవి,తోట భాస్కర్,ఏరువ శ్రీనివాస్, గుణ్ణంవాసు, ఈవన మణిబాబు, మోకరవి బడేటివెంకట రమణ,గంపలకష్ణ, తోట రాజేష్, అర్జ రామకృష్ణ, వేముల చక్రి,కర్రి ప్రకాష్,ప్రభాకర్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

బందరులో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మచిలీపట్నం

జిల్లా తెలుగు యువత అధ్యక్షులు, వాలిశెట్టి బాబు తనయుడు వాలిశెట్టి విమనీష్ పుట్టినరోజు సందర్భంగా బందరు మండలం గోపువానిపాలెంలో శనివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్, వాలిశెట్టి విమనీష్ ఫ్రెండ్స్ సర్కిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ తడవర్తి శ్రావణి, మెడికల్ కాలేజ్ సిబ్బంది కె బాలరాజు, నర్స్ స్వప్న, స్టాఫ్ నర్స్ బలగం దేవి దివ్య, ల్యాబ్ టెక్నీషియన్ ముసునూరు పూర్ణ సాయి, బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ ఎస్.కె రహమతుల్లా, విమనీష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఖాతాదారులైన సిద్ధినేని

నగదును అందజేస్తున్న మత్తి అర్జునరావు

శ్రీనివాసరావు మృతిచెందారు. మట్టి ఖర్చులు నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని ఉల్లిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తరుపున సంఘ చైర్మన్ కటకం కుటుంబరావు, సీఈవో మత్తి అర్జున్ రావు శనివారం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వెర్రి శ్రీనివాసరావు, దారపురెడ్డి జగదీష్, వైసిపి నాయకులు సనకా రాము, కమ్మిలి కోటేశ్వరావు, ఉల్లిపాలెం బ్యాంకు డైరెక్టర్ గల్లా నాగ బసవరావు, సంఘ సిబ్బంది సిహెచ్ నరసింహామూర్తి ఎం.నాగరాజు పాల్గొన్నారు.

జన సైనికుల మజ్జిగ పంపిణీ

గుడివాడ : శనివారం స్థానిక బస్టాండ్ సమీపంలో జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) ఆధ్వర్యంలో మజ్జిగ

మజ్జిగ పంపిణీచేస్తున్న ఆర్‌కె తదితరులు

పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ప్రజల దాహార్తిని తీర్చేందుకు డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ఉచిత మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సామాన్య ప్రజలు, పాదచారులు, వాహనదారులకు ఉచిత మజ్జిగ ఇచ్చామన్నారు. ఎండల తీవ్రత పెరిగిపోవడంతో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. మున్సిపల్ అధికారులు పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు దాహార్తి తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ మీరాషరీఫ్, అయ్యప్ప, చరణ్, శివ, సురేష్, తదితరులు, పాల్గొన్నారు.

వీరవల్లిలో చోరీ

ప్రజాశక్తి-గన్నవరం(జంక్షన్)

బాపులపాడు మండలం వీరవల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని కోడూరుపాడు గ్రామంలో శనివారం ఓ ఇంట్లో గుర్తు తెలియని మహిళ చొరబడి లక్ష రూపాయలు చోరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. కొండపల్లి మోహన్ కుటుంబ సభ్యులు ఇంట్లో ఎవ్వరూ లేరని గమనించి తలుపు తాళాలు పగల కొట్టి లోపలకు వెళ్లి సొమ్ము ఎత్తుకుని పారిపోయినట్లు చెబుతున్నారు. బయట మరో వ్యక్తి నిలిచి ఉండగా మహిళ ఇంట్లోకి వెళ్లి తనపని ముగించుకుని వచ్చి ద్విచక్ర వాహనం ఎక్కి పలాయనం చిత్తగించింది. ఇద్దరు దొంగలు రెక్కీ నిర్వహించి తాళాలు వేసి ఉన్న ఇంటిని గుర్తించి మరీ చోరీకి పాల్పడినట్లుగా పోలీసులు భావిస్తున్నారు. వీరవల్లి పోలీసులు కేసు పరిశీలిస్తున్నారు.

108లో పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - గన్నవరం, ఉయ్యూరు

జిల్లాలోని వివిధ ప్రదేశాల్లోని 108 వాహనాల్లో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్లు డిఎం సురేష్ తెలిపారు. గన్నవరం, ఉంగుటూరు, హనుమాన్ జంక్షన్, బంటుమిల్లి, కృత్తివెన్ను, గుడ్లవల్లేరు, గుడివాడ, పెదపారుపూడి, నందివాడ, పెనమలూరు, కంకిపాడు, కోడూరు గ్రామాల్లోని 108 అంబులెన్స్‌లో ఇఎంటి అత్యవసర మెడికల్ టెక్నిషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థు లు తమ బయోడేటాను ఈనెల 12వ తేదీ నాటికి చరవాణి : 7901240703, 8919197 050 నెంబర్లకు వాట్సప్ చేయాలని కోరారు. అర్హతలు.. బియస్సి బయాలజీ,బి.జడ్సి , బియస్సి నర్సింగ్, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, బి. ఫార్మసీ చదివి ఉండాలన్నారు. వయసు 30 ఉండాలని పేర్కొన్నారు.

మణిపాల్ హాస్పిటల్‌లో అత్యాధునిక కాలేయ చికిత్సలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : మణిపాల్ హాస్పటల్ - సౌత్ ఏషియన్ లివర్ ఇనిస్టిట్యూట్ భాగస్వామ్యంతో కాలేయ చికిత్సలను నిర్వహిస్తున్నామని సీనియర్ లివర్ స్పెషలిస్టు, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ టామ్ చెరియన్ అన్నారు. నగరంలోని ఓ హొటల్‌లో శనివారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపాల్ హాస్పటల్‌లో అత్యంత క్లిష్టమైన కాలేయశస్త్ర చికిత్సలను కూడా ఇపుడు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కాలేయ మార్పిడి, క్యాన్సర్లకు లివర్ రెసెక్షన్లు, పోర్టల్ వెయిన్ థ్రాంబోసిస్ కోసం మార్పిడి, చిన్న వయసులో కాలేయ మార్పిడి లాంటి చికిత్సలను అందిస్తున్నామని తెలియచేశారు. మణిపాల్ హాస్పటల్ విజయవాడ యూనిట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ విజయవాడ యూనిట్ ద్వారా కాలేయ చికిత్సలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈసందర్భంగా తమ హాస్పటల్‌లో కాలేయ మార్పిడి పూర్తయిన వారితో ఇంట్రాక్టివ్ సెషన్స్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు, తదితరులు

యూనిఫామ్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

పారిశుధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల : మండల పరిధిలోని పరిటాల గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్ లను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పంపిణీ చేశారు . శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి మీర్జావలి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బందికి యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పారిశుద్ధ కార్మికుల సంక్షేమానికి కషి చేస్తుందని, గతంలో కంటే వైయస్ జగన్ ప్రభుత్వంలో కార్మికుల వేతనాలను పెంచడంతో పాటు వారి వత్తి నిర్వహించడానికి అవసరమైన పనిముట్లను కూడా ప్రభుత్వమే అందజేస్తుందన్నారు. గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జోష్ణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మార్త రజిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - భవానీపురం : వేసవి సందర్భంగా వెలంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40వ డివిజన్ బ్యాంక్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు చల్లని మజ్జిగను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు పల్లపోతు మురళి కష్ణ (కొండపల్లి బుజ్జి), ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి, 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, మెట్టు వెంకట్ రెడ్డి , ఎన్టీఆర్ జిల్లా గ్రివియన్స్ సెల్ అధ్యక్షులు కేసరి కృష్ణా రెడ్డి, మల్లెల శ్రీనివాస రెడ్డి , జవ్వాజి వెంకటరావు, దొడ్డా రాజశేఖర్, రమణయ్య, జవ్వాజి కొండలరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ గౌడ్‌కు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులుగా నియమితులైన బీసీ సంఘం సీనియర్ నాయకులు మండవ శ్రీనివాస్‌గౌడ్‌ను బీసీ కమ్యూనిటీ హాల్‌లో శనివారం బిసి సంక్షేమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తుమ్మాటి కష్ణమాచారి, దేవరకొండ శ్రీనివాస్, ఉప్పతోళ్ల వెంకటేశ్వర్లు, చాపల వెంకటేశ్వర్లు, గంజి చంద్రమౌళి, పోలంపల్లి రాధమ్మ, మార్తి రమేష్, అల్లి శివకుమారి, మునిహేరా తదితర బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అందమైన ప్రేమకావ్యం 'ఓ కల' చిత్రం

- విజయవాడలో చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రేమకథతో పాటు, కుటుంబ సన్నివేశాలు, కామెడీ కూడా ఎంతో ఆకట్టుకునే విధంగా ' ఓ కల ' సినిమా తీర్చిదిద్దామని ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాలని హీరో ఏలేటి గౌరీష్ అన్నారు. చిత్రం ప్రమోషన్‌లో భాగంగా బెంజిసర్కిల్ వద్ద గల జెడి ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్ నందు చిత్ర యూనిట్ శనివారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా హీరో గౌరీష్ మాట్లాడుతూ 'ఓ కల' చిత్రం యువతీ యువకులకు ఖచ్చితంగా నచ్చుతుం దన్నారు. హీరోయిన్ రోషిని కూడా తొలి చిత్రం అని ఇద్దరం ఎంతో ఇష్టంగా సినిమాలో నటించామని, ఇద్దరి మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు మనసును హత్తుకునే విధంగా ఉంటాయన్నారు. ప్రముఖ హాస్య నటులు అలీ, వైవా రాఘవ్, దేవి ప్రసాద్ ప్రదాన పాత్రలు పోషించారని తెలిపారు. దర్శకుడు దీపక్ చిత్ర నిర్మాణంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదన్నారు. ఈనెల

13వ తేదీన డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఓ కల చిత్రం స్ట్రీమింగ్ ఉందని ప్రేక్షకులు తప్పకుండా చిత్రాన్ని వీక్షించి తమను ప్రోత్సహించాలని కోరారు. ఈసమావేశంలో సంగీత దర్శకుడు నీలేష్, నిర్మాతలు ఆదిత్య రెడ్డి, నవ్య మహేష్, రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

మాస్కులు ధరించాలని ప్రచారం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దేశంలోనూ, రాష్ట్రంలోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయని, అందరూ మాస్కులు ధరించాలని విజయవాడ వన్‌టౌన్‌లోని వస్త్రలతలో ప్రజా శ్రేయస్సు కోసం మైకులో ప్రతిరోజూ ప్రచారం చేస్తున్నారు.

ఇటీవలే కరోనా కేసులు పెరుగుతుండటంతో వస్త్రలత అసోసియేషన్ శనివారం నుండి తమ సామాజిక బాధ్యత వ్యాపారులు విధిగా మాస్కులు ధరించాలని, కరోనా నియంత్రణ చర్యలు అందరూ పాటించాలని మైకు ద్వారా ఉదయం మధ్యాహ్నం, సాయంత్రం ఇలా మూడు పూటలా కరోనా నియంత్రణ జాగ్రత్తలు ప్రచారం చేస్తున్నట్లు వస్త్రలత అసోసియేషన్ అధ్యక్షులు ఓలేటి నరసింహారావు తెలి పారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతు వ్యాపారులు, వినియోగ దారులు ఎక్కడెక్కడ నుండో వచ్చి ఇక్కడ కలవడం జరుగుతున్న దరిమిలా కరోనా వ్యాపించే అవకాశం వుందని, అందుకే అందరూ మాస్కులు ధరించాలని మైకు ద్వారా చెప్పిస్తున్నామని వివరించారు.

మూడోరోజు 'ఇంటింటికీ జనసేన'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రజలు సమస్యలు చెబితే వినే ఓపిక, తీరిక స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు లేవని జనసేన పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్ విమర్శించారు. శనివారం ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం మూడవరోజు 55వ డివిజన్ జనసేన అధ్యక్షులు సోమీ గోవింద్ ఆధ్వర్యంలో స్థానిక నేత పల్నాటి ఆది పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమం ఎర్రకట్ట శ్రీ కోదండ రామాలయం వద్ద నుండి ప్రారంభమై సొట్ట అప్పారావు వీధి, తెల్లా వారి వీధి తదితర ప్రాంతాల్లో జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను మహేష్ వద్ద ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జనసేన వివిధ డివిజన్‌ల అధ్యక్షులు కొరగంజి వెంకటరమణ, ఒడ్డిపల్లి గంగాధర్, బత్తుల వెంకటేష్, సిగానంశెట్టి రాము, పొట్నూరి శ్రీనివాసరావు, మల్లెపు విజయలక్ష్మి , తమ్మిన లీలా కరుణాకర్, ఏలూరు సాయి శరత్, గాదిరెడ్డి అమ్ములు, ఎన్.సంజీవరావు, వెన్న శివశంకర్ , స్టాలిన్ శంకర్, బొట్టా సాయి తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన 'లిటిల్ బ్రైన్స్' సంబరాలు

- అలరించిన చిచ్చరపిడుగుల ప్రదర్శనలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని లిటిల్ బ్రైన్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ' చిచ్చర పిడుగులు ' పేరుతో నిర్వహించిన సంబరాలు ఆహుతులను అలరించాయి. పాఠశాలకు చెందిన ఎల్‌కేజి విద్యార్థుల నుండి 9వ తరగతి విద్యార్థుల వరకు వివిధ తెలుగు, హిందీ పాటలతో పాటు ఏకపాత్రాభినయం, ఫ్యాషన్ వంటి వివిధ కార్యక్రమాలతో ఉర్రూతలూ గించారు. విద్యార్థినీ, విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను ఉట్టి పడే విధంగా తెలుగు, ఇంగ్లీషు, హిందీ స్కిట్లతో పాటు, పాటలతో విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా స్కూల్ డైరెక్టర్ ఫణి ప్రసాద్ ముక్తేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల వార్షికోత్సవం ఈఏడాది వినూత్నంగా చిచ్చర పిడుగులు పేరుతో వార్షిక సంబరాలను నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు వారిలోని సృజనాత్మక శక్తిని బయటకు తీయడంతో పాటు, వారిలో అద్భుతమైన శక్తి సామర్థ్యాలు దాగియున్నాయని తల్లిదండ్రులకు తెలియచేసే ఉద్దేశం తోనే వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. విజయవాడ నగరంలో సృజనాత్మకత విద్యా విధానంతో వినూత్నమైన కాన్సెప్ట్‌తో తమ పాఠశాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఆట,, పాటలు చదువులో భాగం కావాలనే ఉద్దేశంతో కేజీ నుండి వారిలో అద్భుతమైన శక్తి సామర్థ్యాలు దాగియుండే విధంగా విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుధా ప్రవీణా ముక్తేవి , పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెద్ది రమేష్ సేవలు అభినందనీయం

- పలుచోట్ల చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మీనాక్షి కన్‌స్ట్రక్షన్స్ అధినేత పెద్ది రమేష్ సేవలు అభినందనీయమని శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు అన్నారు. శనివారం సివిఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలో సిఎన్‌జి బంకు వద్ద పెద్ది రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కరుమారి దాసు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఏడాది రమేష్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేస్తున్న చలి వేంద్రాలు గురించి రమేష్ చేస్తున్న సేవలు గురించి అభినందించారు. అలాగే సితార సెంటర్లో రమేష్ ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్రరావు చేతులు మీదుగా ప్రారంభించారు. జోజి నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన మరో చలి వేంద్రాన్ని వెస్ట్ జోన్ ఏసిపి డాక్టర్ కె.హనుమంతరావు ప్రారంభించారు. వేసవిలో రమేష్ బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు పట్ల పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ది రమేష్‌తో పాటుగా నల్లబెల్లి శ్రీనివాసరావు, కత్తెర సురేష్, నాగోతి శ్రీను, కరణం పార్థు, తామాడ తిరుపతిరావు, వాడపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటుచేసిన రమేష్‌ను అభినందిస్తున్న కరుమారి దాసు

పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత : వైసిపి


బాపులపాడు మండలంలో


ఘంటసాల మండలంలో

గుడివాడ పట్టణంలో

పెదపారుపూడి మండలంలో

పమిడిముక్కల మండలంలో

ఉయ్యూరు మండలంలో

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిరంతరం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందనీ, నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజలకు మేలు చేస్తోందని ఆ పార్టీ నాయకులు అన్నారు. వైసిపి ఆధ్వర్యంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాలు జిల్లాలో పలుచోట్ల శనివారం జరిగాయి.

ఘంటసాల : మండలం శ్రీకాకుళం గ్రామంలో 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూటికి 90 శాతం కుటుంబాలకు సీఎం జగనన్న కార్యక్రమాలు వల్ల మేలు జరిగిందన్నారు. సాధాణంగా అధికారంలో ఉన్న పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు దూరంగా ఉంటారన్నారు. అలా కాకుండా నిత్యం ప్రజల్లో ఉండాలని,వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను సీఎం జగన్మోహన్రెడ్డి చేపట్టారన్నారు. జడ్పీటీసీ తుమ్మల మురళి, ఏఎంసి చైర్మన్ వేమూరి వెంకట్రావు, మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, పిఏసిఎస్ అధ్యక్షులు వేమూరి రత్నశేఖర్, బసవయ్య, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర బాబు, సర్పంచ్ రాచూరిప్రసాద్ బాబు, వైసీపీ నాయకులు చిట్టూరి రమేష్ – చిట్టితల్లి , సచివాలయం కన్వీనర్, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్ :** ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకునేందుకే నేరుగా ప్రజలతో మమేకమయ్యే బహత్తర కార్యక్రమమే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం అని రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ నక్క గాంధీ అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంపై శనివారం బాపులపాడు లో జగనన్న ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. బాపులపాడు పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకట రామాంజనేయులు, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవెల్లి గంగా భవాని, మండల పార్టీ కన్వీనర్ అవిర్నేనీ శేషగిరి, మండల ఎంపిపి యర్రగొర్ల నగేష్ , కాకులపాడు కానుమోలు పెరికీడు గ్రామల సర్పంచ్ లు గ్రామ వార్డు నెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పార్టీ కార్యకర్తలు మండల స్థాయి నాయకులు బ్యాంకు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను ఆధ్వర్యంలో శనివారం స్థానిక 32,35 వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ పట్టణ వైసిపి ప్రధాన కార్యదర్శి చింతల భాస్కరరావు, మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, నాయకులు, గహ సారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** బోళ్లపాడులో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సర్పంచ్ తుమ్మూరు సురేశ్ రెడ్డి ప్రారంభించారు. ఎంపిటీసీ గంగారత్నం, పార్టీ నాయకులు సంజీవరెడ్డి, వల ంటీర్లు, గృహసారధులు, కన్వీనర్లు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఉయ్యూరు నగరపంచాయతీ పరిధి 2,4,6,7,14, 16 వార్డుల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు జంపాన కొండలరావు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సోలె సురేశ్ బాబు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. **పెదపారుపూడి :** మండలంలోని పాములపాడు సచివాలయ పరిధిలో దూళవానిగూడెంలో మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమం జరిగింది. గహ సారథులు, వాలంటీర్ల సమక్షంలో వైసిపి సీనియర్ నేత చిగురుపాటి శ్రీధర్, సచివాలయ కన్వీనర్ సోడా బత్తిన అరుణకుమారి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించారు. **పమిడిముక్కల :** మండలంలోని హనుమంతపురంలో గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఎం జగన్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రజలకు చేస్తున్న మేలును వివరించారు. పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, జె.సీతారామయ్య, నాయకులు కొండేటి సుబ్రహ్మణ్యం, ఇంటూరి నాగేశ్వరరావు, శొంఠి మామూళ్లేశ్వరరావు, కొడాలి నాగమణి, తంగిరాల భాగ్యశ్రీ, వైసిపి కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని జనసేన నిరసన

ప్రజాశక్తి కోడూరు

తక్షణమే సాలెంపాలెం- వేణుగోపాలపురం వంతెను నిర్మించాలని కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. జనసేన పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి బాసు నాంచారయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు మర్రే గంగయ్య మాట్లాడారు. రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్ రావు, పిట్టలంక గ్రామ సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, తోట సోమశేఖర రావు, జరుగు ఆదినారాయణ, యర్రం శెట్టి దామోదర్ రావు, పూషడప్ప శ్రీనివాసరావు ,బాసు శివప్రసాద్, పార్టీ కార్యదర్శులు బడే రాజశేఖర్, ఆలమూడి సురేష్ ,సంయుక్త కార్యదర్శి మేక వీరబాబు, పార్టీ నేతల కోట రాంబాబు, బాదర్ల లోలాక్షుడు, మేడ పిచ్చయ్య, సిద్దినేని అశోక్ నాయుడు, కోట సురేంద్ర ,రేపల్లె రామ్మోహన్రావు, తోట రాజేష్ ,పూషడప్ప భానుమూర్తి, పేర్ని రవితేజ, బడే మనోజ్ కుమార్, అప్పికట్ల అంకబాబు, అప్పి కట్ల మణికంఠ , యలవర్తి గోపి, బాదర్ల మల్లి, బచ్చు వీరబాబు, బందే గోపాలకష్ణ, చందు రామాంజనేయులు, కోట గోపాలకష్ణ, కుమార్, గుండు రతన్ బాబు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న జనసేన నాయకులు

అవనిగడ్డలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-అవనిగడ్డ

పంచాయతీ పరిధిలోని అవనిగడ్డ మూడో వార్డులో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం రెండోరోజైన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ తీరుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ, యలవర్తి చిన్న, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, అన్నపురెడ్డి వెంకటేశ్వరరావు, బచ్చు రఘునాథ్, కొండవీటి పాండురంగారావు, బర్మా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌చంద్రబోస్ ఎప్పుడో పార్టీ మారారు : జడ్పిటిసి

ప్రజాశక్తి-ఘంటసాల

ఇటీవల వైసిపి పార్టీకి రాజీనామా చేసిన పరుచూరి సుభాషంద్రబోస్ స్థానిక సంస్థల ఎన్నికలకు టీడీపీకి ఓట్లు వేయించినప్పుడే ఆయన పచ్చజెండా కప్పుకున్నారని, కొత్తగా పార్టీ మారిందేమీ లేదని జెడ్పీటీసి తుమ్మల మురళీకృష్ణ విమర్శించారు. ఘంటసాల పరిధిలోని శ్రీకాకుళంలో శనివారం ఏఎంసీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావ్‌తో కలసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి తెలంగాణాలో ఉంటున్న సుబాష్ చంద్రబోస్‌కి ఏమి తెలుసని ప్రశ్నించారు. గ్రామాల్లోకి వచ్చి చూస్తే అర్థమవుతుందని తుమ్మల ఎద్దేవా చేశారు. గత జెడ్పీటిసి ఎన్నికలకు ఆయనను నిలబడమని ఎమ్మెలే సింహాద్రి రమేష్ బాబు చెప్పారని, ఆనాడు పోటీ చేయనని వెళ్ళిపోయారని ఇప్పుడేమో తనను పట్టించుకోలేదని విమర్శించడం తగదన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి ప్రభుత్వం సరిగా పనిచేయక పోవడం, పథకాలు అమలు కాక పోవడం వల్లనే పార్టీని వీడినట్టు సుభాష్ చంద్ర బోస్ చెప్పడం వింతగా ఉందన్నారు. నాడు-నేడు, ఆమ్మ ఒడి, జగనన్న గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం విద్య వంటి పథకాలు ఆయన కంటికి కనబడటం లేదా? అని ప్రశ్నించారు. మండలంలో ఒక్కో, ప్రభుత్వ స్కూల్‌లో రూ.50 లక్షల నుంచి రూ. కోటి మేర నిధులతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మండలంలో ఎక్కడకు వెళ్లినా ఆయనకు కనబడుతుందన్నారు. ఆర్బీకెలు సరిగా పనిచేయడం లేదని చెప్పడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఆయన ప్రక్కన కూర్చోబెట్టుకున్న బండి రవితేజ పదిరోజుల క్రితం ఆర్బీకే నుంచి ట్రాక్టర్ తీసుకున్నారని, ఆర్జీకేలు పనిచేస్తున్నాయో లేదో రవితేజను అడిగి తెలుసుకోవాలన్నారు. సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, వైఎస్సార్సీపీ నాయకులు చిట్టూరి రమేష్ పాల్గొన్నారు.

పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి తీరుతాం: ఎంపి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, స్వాతంత్ర సమరయోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య జ్ఞాపకార్థం ప్రజలకు ఉపయోగపడేలా కన్వెన్షన్ హాల్, మ్యూజియం, లైబ్రరీ నిర్మించి తీరుతామని బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ సాధన సమితి సభ్యులు శనివారం మచిలీపట్నం ఆర్ అండ్ బి గెస్ట్ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ పట్టాభి స్మారక భవన నిర్మాణం గూర్చి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌లతో తాను మాట్లాడానన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సష్టించినా త్వరలోనే స్మారక భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ జిల్లా కలెక్టరుకు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదని వాపోయారు. అనంతరం సభ్యులు వేమూరి రామకృష్ణారావు, ఏఆర్కే మూర్తి, మోపర్తి సుబ్రమణ్యంలు ఎంపి బాలశౌరికి వినతి పత్రం అందజేశారు.


ఎంపికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ప్రతినిధులు

పూలే, అంబేద్కర్ ఆలోచన విధానంపై శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంపై భీమ్ సేఫ్ సంస్థ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం విశ్రాంతి ఉపాధ్యాయులు మోహన బాబు ఇంటివద్ద శనివారం నిర్వహిం చారు. విశాఖపట్నం కి చెందిన బీమ్ సేఫ్ రాష్ట్ర కార్యదర్శి, విజిలెన్స్ అధికారి బాలాజీ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలే అంబేద్కర్ ఆలోచన విధానాల గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, న్యాయవాదులు కర్ర సుధాకర్, ఆ సంస్థ కార్యదర్శులు కారే సర్వేశ్వరరావు, సాలి సుకుమార్, విశ్రాంతి ఉపాధ్యాయులు బేతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మోదుమూడి గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అంబేద్కర్ సిట్టింగ్ పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు మోడీ గ్రామస్తులను బాలాజీ నాయక్ అభినందించారు.

నివాళులర్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

14 నుంచి ప్రచార ఆందోళనలు : సిపిఐ

ప్రజాశక్తి -మొవ్వ

'బిజెపి హఠావో దేశ్ బచావో' నినాదంతో ఈనెల 14 నుంచి 30వ తారీకు వరకు సిపిఐ, సిపిఎం పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా సంయుక్తంగా నిర్వహించే ప్రచార ఆందోళన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే వి వి ప్రసాద్ పిలుపునిచ్చారు. మొవ్వ మండలం కూచిపూడి–పెదపూడి సెంటర్‌లోని సిపిఐ కార్యాలయంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. 14న జిల్లా కేంద్రాల్లో ప్రచార ఆందోళనా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా అప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తూ, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని తీవ్రస్థాయిలో విమర్శించారు. హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా ఇన్చార్జి కార్యదర్శి టి.తాతయ్య, మాలంపాటి కాంచన రావు, వెలగపూడి అజాద్, మల్లు పెద్ది రత్నకుమారి, అడ్డాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి : జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ

పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేయడమే తమ లక్ష్యమని జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు, వెల్లడించారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో అవనిగడ్డ మండంలోని పలు గ్రామాల్లో గ్రామ కమిటీలకు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటుచేశామన్నారు.

సముద్రంలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - కోడూరు : కృష్ణాజిల్లా కోడూరు మండలం హంసలదీవి బీచ్ వద్ద శనివారం ఓ యువకుడు సముద్రంలో గల్లంతయ్యాడు. మండల కేంద్రమైన పెనమలూరుకు చెందిన స్నేహితులైన ఏడుగురు యువకులు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో హంసలదీవి బీచ్ వద్దకు చేరుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు తిరుగు ప్రయాణమయ్యారు. ఈక్రమంలో హర్షవర్ధన్ (20) అనే యువకుడి బైక్ జారి సముద్రతీరం వద్ద ఇసుకలో పడిపోయాడు. దీంతో కాళ్ళు చేతులు శుభ్రం చేసుకునే నిమిత్తం సాగర సంగమం వద్ద దిగి గల్లంతయ్యాడు. అక్కడ విధులు నిర్వహిస్తున్న మెరైన్ సిబ్బంది పాలకాయతిప్ప స్థానిక మత్స్యకారుల సహాయంతో గాలింపు చేపట్టారు. కోడూరు ఎస్ఐ రాజేంద్రప్రసాద్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. రాత్రి వరకు ఆ యువకుడి ఆచూకీ లభించలేదు.

15 నుండి సముద్రంలో వేట నిషేధం

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : సముద్రంలో చేపల వేటను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 15 నుండి జూన్ 14వ తేదీ వరకు 61 రోజులపాటు సముద్రంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని రాష్ట్ర మత్స్యశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. సముద్రంలో చేపలు, రొయ్యలు సంతాన ఉత్పత్తి, మత్స్య సంపద అభివద్ధి నిమిత్తం ఈ నిషేధం విధించినట్లు తెలిపారు. ఈసమయంలో మరబోట్లు, మేకనైజ్డ్ బోట్లు, మోటారు బోట్లతో సముద్రంలోకి వెళ్లడం నిషేధమని, ఎవరైనా ప్రభుత్వ ఉత్తర్వులు దిక్కరిస్తూ సముద్రంలో వేటకి వెళ్లి పట్టుబడితే బోట్లు, బోట్లలో ఉండే మత్స సంపద, వలలు స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. మత్స్యకారులకు కల్పించే డీజిల్‌పై రాయితీ, ఇతర పథకాలు రద్దు చేస్తామని తెలిపారు.

చదరంగం పోటీల్లో జాతీయ గుర్తింపు తేవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : చదరంగం పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచి జిల్లాకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు జిల్లా చెస్ అసోసియేషన్ ప్రతినిధులను కోరారు. రాష్ట్రంలో ప్రప్రథమంగా నిర్వహించనున్న రాష్ట్రస్థాయి బాలికల రేటింగ్ టోర్నమెంట్ కరపత్రాలను శనివారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. జిల్లాకు చెందిన కోనేరు హంపి, లలితబాబుతోపాటు అనేక మంది క్రీడాకారులు రాష్ట్రం తరుపున జాతీయ అంతర్జాతీయ స్థాయి చెస్ పోటీలలో పాల్గొన్ని విజేతలు కావడం ద్వారా ఎంతో పేరు ప్రఖ్యాతలను తీసుకువచ్చారన్నారు. రాష్ట్ర స్థాయి అండర్ 17 బాలికల రేటింగ్ టోర్నమెంట్ మొట్టమొదటి సారిగా నిర్వహించడం అభినందనీయమన్నారు.

మొదటి పేజీ తరువాయి

లక్ష్యం దిశగా ఇంటి పన్ను వసూళ్లు

ఏర్పాటైన ఎన్టీఆర్ జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్లు, 16 మండలాల్లో 288 గ్రామ పంచాయతీలుండగా, చందర్లపాడు, నందిగామ మండలాల్లోని అన్ని గ్రామాలు నూరుశాతం పన్నులను వసూలు చేశాయి. అధికారిక వర్గాల వివరాల ప్రకారం...బకాయిలతో సహా ఇంటి పన్ను డిమాండ్ రూ.38.45 కోట్లుకాగా, అందులో పంచాయతీలు రూ.30.56 కోట్లు (79.50 శాతం) ఆదాయాన్ని సేకరించాయి. మొత్తం పన్ను వసూళ్లలో రూ.6.50 కోట్లు బకాయిలు కాగా, రూ.24.06 కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిమాండ్‌గా ఉంది. ఇంకా జిల్లా అధికారులు ఈనెల 6వ తేదీ నాటికి రూ.7.87 కోట్ల పన్ను వసూలు చేయాల్సి ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. జిల్లాలోని 16 మండలాల్లో చందర్లపాడు, నందిగామ మండలాలు ఇంటి పన్ను వసూళ్లను 100 శాతం పూర్తి చేశాయి. చందర్లపాడు మండలంలో 18 గ్రామ పంచాయతీలుండగా, అన్ని గ్రామ పంచాయతీలు 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.54.18 లక్షలు వసూలు చేశాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఈ పంచాయతీలకు బకాయిలు లేవు. అలాగే నందిగామ మండలంలో 23 గ్రామపంచాయతీలుండగా ప్రస్తుత ఏడాది డిమాండ్‌తో రూ.36,889 బకాయిలతో కలిపి రూ.70.55 లక్షలను వసూలు చేశాయి. మిగిలిన మండలాల్లో గంపలగూడెం 97.44 శాతం, రెడ్డిగూడెం 97.30 శాతం, తిరువూరు 94.71 శాతం, మైలవరం 91.98 శాతం, వీరుళ్లపాడు 87.48 శాతం, కంచికచర్ల మండలం 87 శాతం, ఎ కొండూరు మండలం 84.32 శాతం లక్ష్యాన్ని చేరుకున్నాయి. అలాగే 12 మండలాలు తమ ఇంటి పన్ను డిమాండ్ వసూళ్లను 82 శాతం కంటే ఎక్కువగా పూర్తి చేశాయి.

విజయవాడ రూరల్ మండలంలో రూ.12.55 కోట్లు వసూలు

విజయవాడ రూరల్ మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో రూ.17.38 కోట్ల పన్ను వసూళ్ల లక్ష్యానికిగానూ రూ.12.55 కోట్లు వసూలు చేసి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే జిల్లావ్యాప్తంగా విజయవాడ రూరల్ మండలం అత్యధికంగా పన్ను వసూలు చేయడం విశేషం. ఈమండలంలో మొత్తం 16 గ్రామ పంచాయతీలుండగా, అందుకు బకాయిల డిమాండ్ రూ.5.19 కోట్లతో కలిపి రూ.17.38 కోట్లు డిమాండ్ లక్ష్యంగా నిర్దేశించారు. వీటిలో పాత బకాయిలు రూ.2.96 కోట్లతో సహా మొత్తం డిమాండ్‌లో మండలం రూ.12.18 కోట్లు వసూలు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ మండలంలో పాతపాడు, పి.నైనవరం, అంబాపురం, జక్కంపూడి గ్రామ పంచాయతీలు 100 శాతం పన్ను వసూళ్లు సాధించాయి. ఆ తర్వాత కంచికచర్ల మండలంలో అత్యధికంగా రూ.3.08 కోట్లు, జగ్గయ్యపేటలో రూ.2.32 కోట్లు, మైలవరం మండలంలో రూ.2.24 కోట్లు, ఇబ్రహీంపట్నం మండలంలో రూ.1.64 కోట్లు, జి కొండూరు మండలంలో రూ.1.48 కోట్లు, విస్సన్నపేట మండలంలో రూ.1.12 కోట్లు, గంపలగూడెం మండలంలో రూ.1.01 కోట్ల పన్ను వసూళ్లు జరిగాయి.

నిర్లక్ష్యం వీడాలి

తదితరులు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ 2009 ఫిబ్రవరి 19న ఫ్లైవోవర్ నిర్మాణానికి శిలాఫలకం చేశారని, కానీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. శిలాఫలకం వేసిన తర్వాతర 13 ఏళ్లలో మూడు ప్రభుత్వాలు, ఐదుగురు ముఖ్యమంత్రులు మారారని అన్నారున. 1.2 కిలోమీటర్ల పొడవున నిర్మించాల్సిన ఫ్లైఓవర్ బ్రిడ్జి నాలుగు పిల్లర్లు వేసి నిలిపివేశారని అన్నారు. ఎప్పటికప్పుడు గడువులు విధించడమే తప్ప, పని జరిగింది లేదన్నారు. 59 సెంట్ల భూ సేకరణ పూర్తి కాలేదని, నిధులు విడుదల కాలేదని అన్నారు. నిలిచిపోయిన బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం కూడా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. స్థానిక శాసనసభ్యుడు మల్లాది విష్ణు ప్రకటనలు చేయడం తప్ప చేసిందేమీలేదన్నారు. వివిధ ప్రాంతాల నుండి 4 లక్షల మందికి పైగా ప్రజలు ఇటుగా రాకపోకలు సాగిస్తారని, బుడమేరు, ఏలూరు కాల్వ, రైవస్ కాల్వపై నిర్మించిన పాత బ్రిడ్జిలు అవసాన దశలో ఉన్నాయన్నారు. అవి కూలిపోవటానికి సిద్ధంగా ఉన్నాయని, వీటిపై రాకపోకలకు అనుమతించకూడదని గతంలోనే నిపుణులు నివేదికలిచ్చారని గుర్తుచేశారు. ఈ హెచ్చరికలను కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయడంలేదన్నారు. దీంతో రోజూ గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోందని తెలిపారు. కార్మికులు, ఉద్యోగులు పనులకు సకాలంలో వెళ్లలేకపోతున్నారని, విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు సకాలంలో వెళ్లలేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇటీవలే రైల్వే ట్రాక్‌పై వాహనాలు ఉండగానే రైలు సమీపం వరకూ వచ్చిందని, దీంతో తటిలో ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉందన్నారు. ప్రజల ప్రాణాలతో పాలకులు చెలగాటమాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ వేదికగా విజయవాడ నగరాభివద్ధి గురించి గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. రాజధాని అమరావతి పట్ల నిర్లక్ష్యం, విజయవాడలో బ్రిడ్జిలు పూర్తి చేయటంపై అశ్రద్ధ, నిధులు విడుదల చేయడంలో వివక్ష కు ముఖ్యమంత్రి, ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఎంఎల్ఎ విష్ణు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి చేయలేని అసమర్థులు ఉన్నారని విమర్శించారు. ఈబ్రిడ్జి పూర్తి కాకపోవటంతో ఈ ప్రాంత అభివద్ధి నిలిచిపోయిందన్నారు. పెద్దఎత్తున సాగాల్సిన గృహ నిర్మాణాలు ఆగిపోయాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. ఈఆందోళనలో ఇంకా సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నాయకులు ప్రవీణ్, గోవిందు, వెంకట్,ఆది బాబు,పోతురాజు, సురేష్, మధుసూదనరావు, శ్రీనివాస్, ఏసుబాబు, బలరాం, బాషా, అజయ్, షకీలా, ప్రసన్న, కష్ణమూర్తి, కష్ణ, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక శస్త్ర చికిత్సలపై అవగాహన అవసరం

పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా ప్రతి ఒక్కరికీ మంచి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఫ్యామిలీ మెడిసిన్ కాన్సెప్ట్‌ను ప్రారంభించిందన్నారు. ప్రముఖ ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ గుంటూరు వరుణ్ మాట్లాడుతూ అత్యాధునిక వైద్య విదానంలో గుండె చికిత్స అందించేందుకు ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్టులు ఎంతో దోహదపడతారని తెలిపారు. విజయవాడ కేంద్రంగా తొలిసారిగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఇంటర్‌వెన్షనల్ కార్డియాక్ సర్జన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్టుల పాత్ర, కార్డియాలజిస్టుకు, కార్డియో సర్జన్స్‌కు మధ్య తేడా ఏమిటన్నది దీని ద్వారా అవగాహన కల్పిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇంటర్‌వెన్షనల్ కార్డియాక్ సర్జన్స్ గురించి తమ అసోసియేషన్ ద్వారా విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

CHANGE OF NAME

I, PRATIMA MADHURI KALATHURI (Old Name), Resident of D.No.40-15/1-10/1, G-2, New Sudha Apartment, Siris Raju Street, Brundavan Colony, Labbipet, Vijayawada-520010. My Name has been changed to **PANDALANENI PRATHIMA MADHURI (New Name)** Hereafter my name is known as **PANDALANENI PRATHIMA MADHURI.**

CHANGE OF NAME

I, VEERA BRAHMA VARA PRASAD RAO ASWADHATI (Old Name), Resident of D.No.54-20/2-12/1A, Flat No.101, Bhaskara Grand, NAC Kalyana Vedika Road, Gunadala, Vijayawada-520008. My Name has been changed to **ASWADHATI VEERA BRAHMA VARA PRASAD (New Name)** Hereafter my name is known as **ASWADHATI VEERA BRAHMA VARA PRASAD.**

దస్తావేజులు పోయినవి

పొనుగోటి శ్రీనివాస రెడ్డి 32సం॥ S/o. (లేటు) పొనుగోటి కొండారెడ్డి, డోర్.నెం.42-27-81, బ్లాకు నెం.19B, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా AP, సేల్‌డీడ్ నెం.1732/2006 రిజిష్టర్డ్ విజయవాడ SRO నెంబరుగల ఒరిజినల్ సేల్‌డీడ్‌తో అజిత్‌సింగ్ నగర్ నుండి విజయవాడ సిటీకి 03-04-2023వ తేదీన ఆటోలో ప్రయాణించుచుండగా 1732/2006 ఒరిజినల్ సేల్‌డీడ్ పోయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైనను దొరికిన ఎడల దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చగలరని కోరుతున్నాను.

డోర్.నెం.42-27-81, బ్లాకు నెం.19B
అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-520015,
కృష్ణా, AP, సెల్:9603099370

IN THE COURT OF THE HON□BLE V ADDL.DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.1273/2018 IN A.O.P.No.479/2020

Between:
M/s. Shriram Transport Finance Co.Ltd., Rep.by its Authorized Signatory ...DHR/Claimant
Vs
Bethalapudi Babu Rao
Chittajallu Padmanabham ...JDRs/Respondent□s

NOTICE TO JDR 1&2/RESPONDENT

Bethalapudi Babu Rao, S/o.Sundara Rao, D.No.46-4-13, Bethlenem Nagar, Gunadala, Near Mary Mataha Church, Vijayawada 520004
Chittajallu Padmanabham S/o Narasimha Rao, Flot No.S.F-1, Siri Plaza, Siva Ramaraju Street, Loyola Gardens, Near Vinayaka Theatre, Vijayawada, Krishna 520008

Take notice that the above Execution Petition filed by the DHR/Claimant praying orders against JDR-1&2. The same is posted to 12-04-2023 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10-30 A.M. failing which the matter will be decided in your absence by the Hon□ble Court

(By order of the Hon□ble Court)

VULISE BRAHMAJI, M.A., L.L.M,
Advocate,
D.No.8-268, Near Vijayalakshmi Theatre, Kanuru Road, Kamaiahthopu, NTR District-520007,
Cell.No.9440636278.
Mail ID:bjlawassociates@gmail.com

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE VIJAYAWADA
O.S.No.1780/2022

Between:
BHARAT SANCHAR NIGAM LIMITED, Rep.by it□s Assistant General Manager (Admn) ...Plaintiff
And
M/s.Karvy Data Management Services Limited, Rep.by it□s Managing Director ...Defendant

To,
M/s.Karvy Data Management Services Limited, Rep.by it□s Managing Director, D.No.6-82/1, Near Panchayat Office, Guntupalli-521241, Vijayawada J.C.J.C.

The above numbered case is posted for Suit Summons to the defendant by way of paper publication. The above defendant should appear before the Honourable Court on 24-04-2023 at 10-30 A.M. and file his Written Statement if, any. Else the Defendant will be decided expate, and the matter will be decided expartly.

ITHAPU SUBRAHMANYESWARA RAO,
Advocate for Palintiff
D.No.23-23-46A, Sivarao Street, Satyanarayanapuram, Vijayawada-520011

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE VIJAYAWADA
O.S.No.1774/2022

Between:
BHARAT SANCHAR NIGAM LIMITED, Rep.by it□s Assistant General Manager (Admn) ...Plaintiff
And
M/s.Karvy Data Management Services Limited, Rep.by it□s Managing Director ...Defendant

To,
M/s.Karvy Data Management Services Limited, Rep.by it□s Managing Director, D.No.6-82/1, Near Panchayat Office, Guntupalli-521241, Vijayawada J.C.J.C.

The above numbered case is posted for Suit Summons to the defendant by way of paper publication. The above defendant should appear before the Honourable Court on 24-04-2023 at 10-30 A.M. and file his Written Statement if, any. Else the Defendant will be decided expate, and the matter will be decided expartly.

ITHAPU SUBRAHMANYESWARA RAO,
Advocate for Palintiff
D.No.23-23-46A, Sivarao Street, Satyanarayanapuram, Vijayawada-520011
Cell:92915 30307

In the court of the Ist Addl. junior Civil judge at Vijayawada
O.S No:2343/2022

Between:-
Punati Bala Krishna......plaintiff
And
Bolla Hari Babu......Defendant
To,
Defendant :-
Bolla Hari Babu, S/o Ramayya, Hindu aged 44 years, R/o D.No:76-10/1-14, ARM Road, Bhavanipuram, Vijayawada.

పై నెంబరు దావా నందు ప్రతివాదికి నోటీసులు జారీ చేయు నిమిత్తం శ్రీ కోర్టు వారు ప్రత్యమ్నాయ సర్వీసు గా పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ చేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది ది. 17-04-2023న ఉదయం గం॥10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని, హజరై అభ్యంతరము ఏమైన ఉన్నచో తెలియజేయ గలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది: 17/04/2023
ఇట్లు :-
టి.వి నవకుమార్, అడ్వకేట్,
గాంధీనగర్, విజయవాడ-3.
ఫోన్ : 9440109153

In the court of the Ist Addl. junior Civil judge at Vijayawada.
I.A No: 783/2022
IN O.S No:2343/2022

Between:-
Punati Bala Krishna..Petitioner/plaintiff
And
Bolla Hari Babu.
.....Respondent/Defendant
To,
Respondent/Defendant :-
Bolla Hari Babu, S/o Ramayya, Hindu aged 44 years, R/o D.No:76-10/1-14, ARM Road, Bhavanipuram, Vijayawada.

పై నెంబరు ఐ.ఎ నందు రెస్పాండెంట్/డిఫెండెంట్ కు నోటీసులు జారీ చేయు నిమిత్తం శ్రీ కోర్టు వారు ప్రత్యమ్నాయ సర్వీసు గా పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ చేసియున్నారు. కావున ఐ.ఎ నందు రెస్పాండెంట్/డిఫెండెంట్ అయిన మీరు ది.17-04-2023న ఉదయం గం॥10-30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని, హజరై అభ్యంతరములు ఏమైన ఉన్నచో తెలియజేయ గలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది: 17/04/2023
ఇట్లు :-
టి.వి నవకుమార్, అడ్వకేట్,
గాంధీనగర్, విజయవాడ-3.
ఫోన్ : 9440109153

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి గూడూరు

ప్రజలకు అవసరమైన సదుపాయాలను సమకూర్చడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరితో కలిసి మండల కేంద్రమైన గూడూరు, తరకటూరు గ్రామాల్లో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తరకటూరు

అభివృద్ధిపనులను ప్రారంభిస్తున్న రాష్ట్ర గృహ నిర్మాణశాఖా మంత్రి జోగి రమేష్

గ్రామంలో రూ.32 లక్షల ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మాణంతో పాటు రూ.70 లక్షల వ్యయ అంచనాతో విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి నుంచి గూడూరు తహశీల్దార్ కార్యాలయం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం రూ.4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పెడన నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.10 కోట్ల సీఎస్ఐఆర్ నిధులను వెచ్చించారన్నారు. బాలశౌరి కృషి అభినందనీయమని మంత్రి కొనియాడారు. అందులో భాగంగానే రూ.32 లక్షల వ్యయంతో తరకటూరు గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, గూడూరులో రూ.70 లక్షల నిధుల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం, రూ.4 కోట్ల వ్యయంతో గూడూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం (సీ హెచ్ సీ) నిర్మించారన్నారు. రూ. 50 లక్షల విలువైన వైద్య పరికరాలను అందించినట్లు చెప్పారు. బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి మనిషికి విద్య, వైద్యం అనేవి ఎంతో కీలకమైన అవసరాలన్నారు. వాటిని ప్రజలకు సమకూర్చడానికి ముఖ్యమంత్రి నిత్యం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రూ.550 కోట్లతో అధునాతన వసతులతో మచిలీపట్నం మెడికల్ కళాశాల నిర్మాణం త్వరలో పూర్తి చేసుకోనుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. బందరు పోర్టు నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులు లభించడంతో పాటు రుణ మంజూరు సైతం జరిగిందన్నారు. మే నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పోర్టు పనులను ప్రారంభించనున్నట్లు ఎంపీ చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానికులకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రూ. కోటి నిధులతో పెడన నియోజకవర్గంలో రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. తరకటూరు గ్రామంలో నూతన వంతెన, రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎంపీ చెప్పారు. ఈ కార్యక్రమాల్లో గూడూరు జెడ్పీటీసీ సభ్యులు వేముల సురేష్ రంగబాబు, ఎంపిటిసి జక్కా ధర్మారాయుడు, మండల వైసిపి అధ్యక్షులు తలుపుల కృష్ణారావు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎస్.ఇందిరా దేవి, సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ కె.జ్ఞానరత్న, ఆర్బీకే చైర్మన్ పర్ణం మహాలక్ష్మి నాయుడు, తహశీల్దార్ బీవీ ప్రసాద్, తరకటూరు పీఏసీఎస్ గళ్ళా నాంచారయ్య, డాక్టర్లు, వైద్యసిబ్బంది వైసిపి నాయకులు బూరగడ్డ రమేష్ నాయుడు, గొరిపర్తి రవికుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ఉంగుటూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలతో దేశంలోనే ఏపీలోనే పొదుపు సంఘాలు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. శనివారం లంకపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ చిత్రపటానికి డ్వాక్రా సంఘాలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన చర్యలు పథకాలు అమలు కారణంగా పొదుపు సంఘాల ఆర్థికవృద్ధి పెరిగిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో నిర్వీర్య దశలో ఉన్న పొదుపు సంఘాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలకు జీవం పోశాయన్నారు. లంకపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో 62 పొదుపు సంఘాల్లోని డ్వాక్రా మహిళలకు రూ.5,021,525 వైఎస్సార్ ఆసరా మూడో విడత కింద విడుదల చేసినట్లు స్పష్టంచేశారు. మూడు విడతల్లో ఒక ఉంగుటూరు మండలానికి రూ.40 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కె.సుజాత, ఉపసర్పంచ్ జె.శ్రీనివాసరావు, గ్రామ కన్వీనర్ కె.అశోక్, మహిళా మండల అధ్యక్షురాలు మన్నే సునీత తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి : టిడిపి

గుడివాడలో మాట్లాడుతున్న కొనకళ్ల

ప్రజాశక్తి-గుడివాడ

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 12,13,14 తేదీల్లో జరగనున్న కృష్ణాజిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కృష్ణా, ఏలూరు జిల్లాల టిడిపి నేతలు, మాజీ మంత్రులు పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. శనివారం స్థానిక వికెఆర్, విఎన్‌బి ఇంజనీరింగ్ కళాశాల అడిటోరియంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిలు కొనకళ్ళ నారాయణరావు, మాగంటి వెంకటేశ్వరరావు (బాబు), సీనియర్ నేతలు గన్ని వీరాంజనేయులు, పిన్నమనేని బాబ్జి, వైవిబి రాజేంద్రప్రసాద్. వెనిగండ్ల రాములు మాట్లాడారు. వైసిపి పాలనలో సర్వ నాశనమైపోయిన రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు చంద్రబాబు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్నారని చెప్పారు. 12న ఉదయం మచిలీపట్నంలోని టిడ్కో ఫ్లాట్ల వద్ద నుండి చంద్రబాబు జిల్లా పర్యటన మొదలవుతుందన్నారు. మచిలీపట్నంలో చంద్రబాబు రోడ్ షో జరుగుతుందన్నారు. సాయంత్రం హిందూ కళాశాలలో బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడతారనానరు. అనంతరం నిమ్మకూరులో అదేరోజు రాత్రి బస చేస్తారన్నారు. 13న నిమ్మకూరులో ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో పాల్గొని అనంతరం పార్టీ నేతలతో సమావేశం నిర్వహిస్తారన్నారు.. మధ్యాహ్నం గుడివాడలో చంద్రబాబు రోడ్ షో సాయంత్రం ఇంజనీరింగ్ కళాశాలలో బహిరంగ సభను నిర్వహిస్తారన్నారు. 13న గుడివాడలో బస చేసి, 14న అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్ని, అనతరం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పాస్టర్లతో సమావేశంలో పాల్గొంటారన్నారు. అనతరం జంక్షన్ మీదుగా నూజివీడులో రోడ్‌షోలో పాల్గొని సాయంత్రం బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొటారన్నారు. ఈ పర్యటనలకు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాల నుండి ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

ఎన్టీఆర్ శత జయంతి వేడుకలపై సమావేశం

ప్రజాశక్తి-పెదపారుపూడి

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు ఈనెల 13న పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో జరుగున్నాయని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా చెప్పారు. సావనీర్ అండ్ వెబ్సైట్ కమిటీ నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ జీవిత చరిత్ర, రాజకీయానికి ముందు, ఆ తర్వాత ఆధారాలతో కూడిన ఒక ప్రత్యేకమైన చరిత్ర రూపంలో బుక్ అండ్ వెబ్సైట్‌లో బయోడేటాను తయారు చేయటానికి ముందస్తు ప్రణాళికగా సమావేశం మాజీ ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ ఆధ్వర్యంలో నిమ్మకూరులో జరిగినట్లు టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, నాయకులు కలపాల కిషోర్, గోగం రామారావు, మెండెం దాసు, దగాని లెనిన్, దానబోయిన వెంకటనారాయణ, చిలక ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నిమ్మకూరులో సమావేశమైన నాయకులు

వృద్ధులకు ఆర్థిక సహాయం

కంకిపాడు : దేవినేని ఆర్మీ లయన్ ఇంజనీర్ రావి సురేష్ బాబు ఆధ్వర్యంలో కంకిపాడు మండలంలోని కంకిపాడు,ఈడుపుగల్లు గ్రామాల్లో తక్కువీధి సుజాత, కొలని రావణమ్మకు గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండుగను పురస్కరించుకొని నిత్యావసర సరుకులు, పాలు, గుడ్లు, బియ్యం, కూరగాయలు, పండ్లు, బిస్కెట్స్‌తోపాటుగా రూ.2000 సహాయాన్ని అందజేశారు. కంకిపాడు మండల మాజీ ఎంపీపీ దేవినేని రాజా చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా లయన్ ఇంజనీర్ రావి సురేష్‌బాబు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాల ప్రజాసేవ తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఎంతో మంది విద్యార్థులు, వృద్ధులు, వితంతులకు ఆర్థిక సహాయం చేయడంపాటు 115 మెడికల్ క్యాంపులు, 1000 స్కిల్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ కార్యక్రమాలు, 1500 మొక్కలు నాటించామన్నారు. ఈ కార్యక్రమంలో రావి రాజేష్, షైక్ షేకర్, పర్వతనేని రవి, వి.నాగకోటేశ్వరరావు, పి.రామకృష్ణ, ఎన్.మాధవ, నర్రా బుజ్జి, పి.సుధాకర్, చిన్నబాబు, సుంకర సురేష్, పి.సుబ్రహ్మణ్యం, కాకుళ్ళ సుధాకర్ అండ్ బ్రదర్స్, ఎస్.రవికుమార్, ఎస్.వేణుకుమార్, ఎం.శ్రీహరి, పి.నాగశ్రీనివాస్, ఎం.చంటిబాబు, లయన్స్ క్లబ్ విజయవాడ రూరల్ అధ్యక్షులు జాస్తి శ్రీనివాసరావు, సెక్రటరీ కోమటి. కిరణ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దేవినేని రాజా

ప్రజల సమస్యలు పట్టవా? : బూరగడ్డ

ప్రజాశక్తి-గుడివాడ

ప్రజలకు ఇచ్చిన హామీలను మరచిన జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఏ విధంగా నమ్ముతారని, వైసిపి నాయకులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించడం సిగ్గుచేటని జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్ ప్రశ్నించారు. శనివారం స్థానిక జనసేన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిని మరచిన వైసిపి నాయకులు ఏ విధంగా ప్రజల వద్దకు వెళ్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బూరగడ్డ శ్రీకాంత్

ఘనంగా రన్ ఫర్ జీసస్

గుడివాడ : పట్టణ దైవ సేవకుల అధ్యంలో శనివారం స్థానిక లింగవరంరోడ్ లోని రివైవల్ పెంతుకోస్తు ప్రార్ధన మందిరం వద్ద నుండి పామర్రురోడ్డులోని ఆర్‌సిఎం చర్చి-2 వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఎపి పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిచారు. దైవ సేవకులు సజ్జా బర్నబాస్, బిషప్ అప్పికట్ల జాషువా, కేజే విక్టర్ పాల్, ప్రార్థనలు చేసి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ లూయిస్‌రాజు, దేవుని సేవకులు కమల సుధాకార్, మందా సువర్ణ బాబు, అడ్వకేట్ రాజేంద్రప్రసాద్, ఎలైజా, కరుణ సాగర్, చంటి, యెహేజ్కేలు, యేసు పాదం, కరుణ్‌కుమార్, విశ్వాసులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'రన్ ఫర్ జీసస్'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యేసుక్రీస్తు సందేశం ప్రేమ, శాంతి, సందేశం కావాలని విజయవాడ కతోలికపీఠం ఆర్‌సిఎం, బిషప్ తెలగతోటి రాజారావు, కృష్ణా గోదావరి డయోసిస్ సియస్ఐ బిషప్ టి.జార్జి కొర్నిలియాస్ అన్నారు. ఏపీ ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చిస్, విజయవాడ అన్ని క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో శనివారం నగరంలో ' రన్ ఫర్ జీసెస్ ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈరన్‌లో పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు. తొలుత రన్‌ను బెంజిసర్కిల్ వద్ద గల సెయింట్ కథెడ్రల్ చర్చి ప్రాంగణం వద్ద ఆర్‌షిఎం బిషప్ జోసఫ్ రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, బిషప్ ఎబినైజరన్, రెవరెంట్ ఆలూరి విశ్వప్రసాద్‌లు కాగడాలు వెలిగించి రన్ ఫర్ జీసెస్ జెండి ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు మాట్లాడుతూ ప్రేమను ప్రకటించడానికి కొన్ని సంవత్సరాలుగా విజయవాడలో అన్ని క్రైస్తవ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని

విజయవంతంగా నిర్వహిస్తున్నాయన్నారు. యేసుక్రీస్తు ప్రేమ స్వచ్ఛమైనదని చాటి చెప్పడమే ఈరన్ ఫర్ జీసస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, పాస్టర్ బెల్లంకొండ శివాజీరాజు, పాస్టల్ ఆలూరి విశ్వప్రసాద్, పాస్టర్ ఎస్. జయకుమార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కాశ్మీర్ లోయకు నూతన రైలు ప్యాకేజీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారతీయ రైల్వే ప్రారంభించిన భారత్ గౌరవ్ పథకం కింద సేవలందిస్తున్న సౌత్ స్టార్ రైల్, ఇప్పుడు కాశ్మీర్ లోయకు రైలు సర్వీసును ప్రారంభించిందని ట్రావెల్ టైమ్స్ ఇండియా ప్రొడక్ట్ డైరెక్టర్ విఘ్నేష్ తెలిపారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. 'ఈ రైలు కోయంబత్తూర్‌లో ప్రారంభమై, బెంగళూరులోని యెలహంక మీదుగా ప్రయాణిస్తుందన్నారు. ఈ సమ్మర్ హాలీడే ప్రత్యేక రైలు బుక్కింగ్స్ ప్రారంభయమ్యాయని, సౌత్‌స్టార్ రైల్ కాశ్మీర్ ప్యాకేజీ మే 11న ప్రారంభం కానుందన్నారు. ఈ రైలు కోయంబత్తూరు వద్ద ప్రారంభమై, తమ తుది గమ్యం చేరే లోపుగా ప్రయాణికులు ఈరోడ్, సేలం, ధర్మపురి, హెూసూర్, యెలహంక, పెరంబూర్, విజయవాడ, వరంగల్‌లలో రైలు ఎక్కవచ్చన్నారు. ఈ టూరింజం ప్యాకేజీ మొత్తం వ్యవధి 12రోజులని, ఈ రైల్‌లో ఎన్నో ప్రత్యేక ఆకర్షణలు ఉన్నాయన్నారు. ఈ టూర్ అంతటా టూర్ మేనేజర్లు తగిన సహాయం అందించడానికి సిద్ధంగా ఉంటారు' అని వివరించారు. ఈ సమావేశంలో ట్రావెల్ టైమ్స్ ఇండియా రీజనల్ మేనేజర్ సంతోష్ పాల్గొన్నారు.

నేడు నున్నకు కంచి పీఠాధిపతి రాక

ప్రజాశక్తి -విజయవాడ రూరల్ : విజయవాడరూరల్‌లోని నున్న లోగల చినకంచికి కంచి పీఠాధిపతి శ్రీ శంకరవిజయేంద్ర సరస్వతి స్వామి ఈ నెల 9న రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.వికాస్ కాలేజి రోడ్డు లో గల చినకంచి ప్రవేశద్వారము(తోరణము)నుండీ పూలరథంపై దేవాలయమునకు స్వాగతించనున్నారు. స్వాగత సభలో స్వామివారు అనుగ్రహభాషణం చేస్తారన్నారు. 10న ఉదయం శ్రీ స్వామివారు భక్తులందరినీ అనుగ్రహించుట, అన్ని వేదపాఠశాలల విద్యార్థులకు అనుగ్రహం ఇస్తారన్నారు. శ్రీమహాత్రిపురసుందరీ సమేత శ్రీ చంద్రమౌళీ శ్వరస్వామి వారికి త్రికాలార్చన స్వామివారు భిక్ష స్వీకరించుట, అనంతరం శ్రీ జగద్గురువులకు పుష్పార్చన జరుగుతాయన్నారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణ పరిధిలోని 19వ వార్డులో శనివారం నందిగామ మున్సిపల్ కమిషనర్ డా. ఎస్. జయరామ్ పర్యటిం చారు. మంచినీటి సరాఫరా ట్యాంకులను శుభ్రపర్చాలని ఇంజనీరింగ్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శుభ్రపరిచిన తేదీలను ఎప్పటి కప్పుడు నమోదు చేయాలన్నారు. మంచినీటి సరాఫరా కేంద్రాల వద్ద మంచినీరు సరాఫరా చేయు రిజిష్టర్లను పరిశీలించారు. మంచినీరు క్లోరినేషన్ చేయించారు. వీధుల్లో పర్యటించి పారిశుధ్యం పనులు పరిశీలించారు. దోమల నివారణకు కాయిల్స్ ఉపయోగించాలన్నారు. డ్రైయినేజీలు పూడికలు తీయాలన్నారు. వీధులు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో శానిటరి ఇన్స్పెక్టరు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్

అర్బన్ హెల్త్‌సెంటర్‌కు ఎసిల వితరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అర్బన్ హెల్త్ సెంటర్‌కి రెండు ఏసిలను వెలంపల్లి ఫౌండేషన్ విరాళంగా అందజేసింది. స్థానిక 47వ డివిజన్ కలర్ హాస్పటల్ దగ్గర నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఇటీవల ప్రారంభించ డానికి విచ్చేసిన ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావును హెల్త్ సెంటర్‌కు రెండు ఏసిలు కావాలని కోరారు. ఈ నేపథ్యంలో శనివారం వెలంపల్లి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ సాయి అశ్విత జిల్లా వైద్య అధికారి సుహాసినికి రెండు ఏసీలను అందించారు. ఈ కార్యక్రమంలో వెలంపల్లి ఫౌండేషన్ సభ్యులు వెలంపల్లి రాఘవ నర్సింహారావు, కొనకళ్ల విద్యాధరరావు, స్థానిక కార్పొరేటర్ గోదావరి గంగా, 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి ,స్థానిక నాయకులు వెన్నం

ఏసీలను అందజేస్తున్న వెలంపల్లి ఫౌండేషన్ చైర్మన్ తదితరులు

రజిని, గోదావరి బాబు, చిచా, కూరాకుల నాగకాళేశ్వరరావు, కట్టా ఆంజనేయులు, దేవత్ మురళి నాయక్,కామళ్ళ జోజి, గాలి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అమ్మో... ఏప్రిల్ 1

అమ్మో....ఏప్రిల్ 1..!! ప్రజలు ఈ తేదీని తలచుకుంటేనే బెంబేలెత్తిపోతున్నారు. కేంద్రంలోని మోడీ-బిజెపి ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ దినమైన ఏప్రిల్ 1వ తేదీ నుండే ఎడాపెడా భారాలు వేయడమే ఇందుకు కారణం. అధికారం లోకి వచ్చాక ప్రతి ఏటా ప్రజలపై భారాలు వేస్తున్న కేంద్రం...ఈసారి ఒకేసారి ఐదు రకాల భారాలను ప్రజలపై మోపింది. మందులు, సిమెంట్ ధరలు, నగదు డిజిటల్ లావాదేవీలు, ఇఎంఐ, టోల్ ఛార్జీలను పెంచింది. జాతీయ రహదారులపై సరాసరిన ప్రతి 40 కిలోమీటర్లకు ఒక టోల్‌గేట్ పెట్టి దోపిడీ చేస్తున్న కేంద్రం...వాటి ఛార్జీలను ప్రతి ఏటా పెంచుకుంటూ పోతోంది. గతేడాది వివిధ కేటగిరీ వాహనాలకు 8 నుంచి 15 శాతం వరకు టోల్ ఛార్జీలను పెంచగా, తాగాజా ఈ ఆర్థిక సంవత్సరం నుండి సగటున 5 నుంచి 10 శాతం వరకూ పెంచింది. ఒకపక్క తరచూ పెట్రోలు, డీజిల్, సిఎన్‌జి ధరలను భారీగా పెంచు తుండగా, తాజాగా పెంచిన టోల్ ఛార్జీలతో ప్రత్యక్షంగా రవాణా, ఆర్‌టిసి రంగాల్లోని వాహనదారులతోపాటు సొంత వాహనదారులపైనా భారం పడుతోంది. పరోక్షంగా నిత్యావసర వస్తువుల ధరలూ పెరిగి ప్రజలపై భారం పడుతోంది. ప్రయాణీకులపైనా ఛార్జీల రూపంలో భారాలు పడుతున్నాయి. ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రధాన జాతీయ రహదారులపై ఐదు టోల్‌ప్లాజాలు ఉన్నాయి. విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర, జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు వద్ద, విజయవాడ - కోల్‌కతా జాతీయ రహదారిపై కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పొట్టిపాడు వద్ద, విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి 65పై కంకిపాడు మండలం దావులూరు వద్ద, మచిలీపట్నం- బంటుమిల్లి - భీమవరం జాతీయ రహదారి 216పై ఆర్తమూరు వద్ద టోల్ ప్లాజాలు ఉన్నాయి. తాజాగా పెంపుదలతో విజయవాడ - హైదరాబాద్ మార్గంలో కిలోమీటరుకు రూ.5.71, విజయవాడ - కోల్‌కతా రహదారిలో కిలోమీటరుకు

వీక్షణం

రూ.7, విజయవాడ - చెన్నై రహదారిలో రూ.6 చొప్పున టోల్‌ఛార్జీలు ఉంటాయి. గతంలో లైట్, కమర్షియల్, హెవీ గూడ్స్ వెహికల్ మూడు శ్లాబులుగా టోల్ ఛార్జీలను వాహనదారుల నుంచి కేంద్రం వసూలు చేసింది. అయితే ఈ శ్లాబుల్లో మార్పులు చేసి భారాలను మరింత పెంచింది. నాలుగు వరుసల జాతీయ రహదారిపై ఆరు టైర్ల లారీకి కిలోమీటరుకు రూ.1.40 నుంచి రూ.3 వరకు టోల్ ఛార్జీ పెరిగింది. 18 టైర్ల వాహనానికి కిలో మీటరుకు 4 రూపాయలు, 18 టైర్ల వాహనానికి 6 రూపాయలు పెరిగింది. గతంలో రహదారి నిర్మాణానికి అయిన ఖర్చు మొత్తం వసూలైన తర్వాత టోల్‌ప్లాజాలను ఎత్తేసేవారు. కానీ ఇక నుండి అలా ఎత్తేసే ఉద్దేశంలేదని కేంద్రం స్పష్టం చేస్తోంది. పెట్రోలు, డీజిల్, సిఎన్‌జి గ్యాస్, వంట గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు, ప్రయాణ ఛార్జీలతో ఇప్పటికే ఇబ్బంది పడుతున్న పేద, మధ్య తరగతి ప్రజానీకంపై ఇప్పుడు మరింత భారం పడుతోంది. ఈ నేపథ్యంలో కేంద్రం టోల్‌ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి. రోడ్డు నిర్మాణానికి అయిన ఖర్చు మొత్తం వసూలైన ప్రాంతాల్లో టోల్ గేట్లను ఎత్తేయాలి.

- ఎం.బి.నాథన్

హాల్‌మార్క్ ఆభరణాలనే విక్రయించాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వినియోగదారుల హక్కులను పరిరక్షించే విధంగా హాల్మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ ఉపయోగపడుతుందని మలబార్ షోరూమ్ ఛైర్మన్ ఎం.పి. అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. యూనిక్ నెంబర్ లేని బంగారు ఆభరణాల అమ్మకాలను అనుమతించకూడదని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. మలబార్ గోల్డ్ బిఐఎస్ హాల్‌మార్క్‌తో కూడిన ఆభరణాలను మాత్రమ ఏ విక్రయిస్తుందన్నారు. ఇపుడు కొత్తగా ఏర్పియల్ 1 నుండి హెచ్‌యుఐడి కోడ్‌తో కూడిన ఆభరణాలను తమ షోరూమ్‌లు అన్నింటిలోనూ విక్రయిస్తున్నామని తెలిపారు. ఈవిధానం ద్వారా వినియోగదారులకు పూర్తిస్థాయిలో నాణ్యత లభించడంతో పాటు వారికి పూర్తి సేవలను అందించినట్లు అవుతుందని తెలిపారు.

దుర్గగుడికి పోటెత్తిన సందర్శకులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు శనివారం సెలవు కావటంతో భక్త జనం అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేయు భక్తుల రద్దీ దష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లును ఆలయ కార్యనిర్వ హణాధికారి దర్బముళ్ల భ్రమరాంబ క్యూ లైన్లను, అంతరాలయ ప్రాంతంలో పరిశీలన చేశారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకు మార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతి కళ్యాణం మరియు ఇతర సేవలయందు భక్తులు విశే షంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కేదారేశ్వరపేట 5వ లైన్ గౌసియా మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో సిటీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా మొహినుద్దీన్ పాల్గొన్నారు. ఆయనను సాదరంగా ఆహ్వానించిన మసీదు కమిటీ వారు సత్కరించారు. అనంతరం మసీదు వారు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఖాజా మొహినుద్దీన్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియచేశారు.

అంకమ్మ తల్లి తిరునాళ్ల జాతర

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని కనుమూరు గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి మహాలక్ష్మి తల్లుల తిరుణాళ్ల జాతర ఘనంగా జరిగింది. గురువారం అమ్మవార్ల బ్రహ్మో త్సవం, శుక్రవారం జల బిందెలు, శనివారం తిరునాళ్ మహోత్సవంతో పాటు పెద్ద ఎత్తున జాతర కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున రావడంతో గ్రామం చుట్ట బంధువులతో కళకళలాడింది. గ్రామ నాయకులు చెరుకు నరసారెడ్డి ,వజ్రాల శ్రీనివాసరెడ్డి, అత్తునూరు శివారెడ్డి సారథ్యంలో ఈ తిరుణాల మహోత్సవం నిర్వహించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.